KANCHARLA
# మనసులోమాట
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. | సంచలన తెలుగు దిన పత్రిక

## ఉత్తరాంధ్ర

| | | |
|---|---|---|
| విశాఖపట్నం | విజయనగరం | అనకాపల్లి |
| శ్రీకాకుళం | అల్లూరి జిల్లా (పాడేరు) | పార్వతీపురం |

సోమవారం 1 జూన్ 2026 | పేజీలు 16



# గాజువాకలో ఘోర రోడ్డు ప్రమాదం

## బస్సు డ్రైవర్ ఇద్దరు మహిళలు మృతి

**గాజువాక (మనసులోమాట )మే 31 :**

గాజువాకలోని శ్రీనగర్ వద్ద ఆదివారంతెల్లవారుజామున ఘోర రోడ్ ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదం జరిగిన స్థలంలో ఇద్దరు మహిళలు, బస్సు డ్రైవర్ మృతి చెందారు. రాజమండ్రి నుంచి పార్వతి పురం వెపు వెళుతున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిద్రమత్తు లో ఆగివున్నా లారిని బలంగా గుద్దడ ముతో ఈ ప్రమాదం జరిగింది. గాయపడిన ఏడుగురు క్షతగాత్రులను కేజీ హెచ్ కు చికిత్స నిమిత్తం తరలించారు. చనిపోయినా ముగ్గురు డ్రైవర్ రాయపల్లి రాంబాబు 50),(విజయ నగరం ),రాజమండ్రి కి చెనందిన ..మిగతా 2లో

- ఆగివున్న లారిని డీకొన్న ఆర్టీసీ బస్సు
- మఃరో ఏ డు గురికి తీవ్ర గాయాలు



గాజువాక బస్సు ప్రమాద బాధితులను పరామర్శించిన జిల్లా కలెక్టర్ 2



# జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం

## కంచర్ల మీడియా గ్రూప్ ఎండీ అచ్యుతరావు



2



16

## నేటి నుంచి విశాఖ రైల్వే జోన్ పూర్తి స్థాయి కార్యాచరణ

- ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల సాకారం
- అభివృద్ధికి కొత్త ఇంజిన్‌గా దక్షిణ కోస్తా రైల్వే జోన్
- విశాఖ రైల్వే జోన్ కేవలం పరిపాలనా విభాగం కాదు.. ఉత్తరాంధ్ర భవిష్యత్తును మార్చే అభివృద్ధి వేదిక



## ఎస్సీ, ఎస్టీలకు అండగా విశాఖ పోర్ట్

- నేషనల్ కన్వెన్షన్ లో విపిఏ సెక్రటరీ ఎం శంకర్ బాబు

**విశాఖపట్నం, మనసులోమాట, మే 31:**

ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో విశాఖ పోర్టుదే అగ్రస్థానమని విశాఖపట్నం పోర్ట్ అథారిటీ సెక్రటరీ ఎం శంకర్ బాబు తెలిపారు. స్థానిక ద్వారకా నగర్ బుదిల్ పార్కు హోటల్లో శనివారం సాయంత్రం జరిగిన నేషనల్ కన్వెన్షన్ కు ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. నేషనల్ మేజర్ పోర్ట్స్ ఎస్సీ ,ఎస్టీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ 18వ నేషనల్ కన్వెన్షన్ ..మిగతా 10లో

# శాప్ స్పోర్ట్స్ అకాడమీ ట్రయల్స్‌కు విశాఖలో భారీ స్పందన

- ట్రయల్స్‌ను పరిశీలించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
- క్రీడాకారులకు అత్యుత్తమ వసతులు కల్పిస్తున్నామని వెల్లడి

**విశాఖసిటీ..మే31(మనసులో మాట):**

రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో శాప్ స్టేట్ స్పోర్ట్స్ అకాడమీలకు క్రీడాకారుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న ట్రయల్‌స్‌కు విశాఖపట్నంలోని మధురవాడ బక్కన్నపాలెం శాఫ్ స్టేడియంలో భారీ స్పందన లభించింది. రాష్ట్ర క్రీడా, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ట్రయల్‌స్‌ను ఆదివారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి క్రీడాకారుల ప్రతిభను పరిశీలించడంతో పాటు స్టేడియంలో ఏర్పాటు చేసిన సైక్లింగ్ ట్రాక్‌పై స్వయంగా సైక్లింగ్ చేశారు. అనంతరం వాటర్ స్పోర్‌ట్‌స్‌కు సంబంధించిన పరికరాలను పరిశీలించి, వాటి వినియోగంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ..మిగతా 2లో



# గాజువాకలో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

లంక ఈశ్వరమ్మ(57),పార్వతమ్మ,(35) లు ఉన్నారు.గాయపడినవారు రాజమండ్రికి చెందిన ఆకుల శివ సూర్య నాగేశ్వరరావు,(42),పార్వతీపురం కు చెందిన కనకం లలిత 56), కనకం రాజు (65),విజయనగరం కు చందిన నవ్య జీవిత (7),రాజమండ్రి కి చెందిన ఆర్ తన్విక (6),విజయనగరం జామికి చెందిన ఆర్. రామకృష్ణ (70),పార్వతీపురం కు చెందిన సిల్ల జమ్మయ్య(50), *మృతుల కుటుంబాలను, గాయ పడినవారిని పరామర్శించిన మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి మృతుల కుటుంబాలను, గాయ పడిన వారిని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ పరామర్శించారు. వారిని అన్నివిధాలుగా ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. మృతుల కుటుంబానికి 5లక్షల రూపాయలు ఎక్స్‌గ్రాసియా ప్రకటించారు.ఆసుపత్రి లో వైద్య సేవలు పొందుతున్నవారిని పరామర్శించారు. ఉత్తమ వైద్య సేవలు అందించాలని వైదులను అదేసించారు.మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తీలిపారు. మంత్రి వెంట ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ అభిసిక్త కిషోర్, ప్రభుత్వ, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు. గాజువాక పోలీస్ లు కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలను దర్యాప్తు చేస్తున్నారు.సమగ్ర విచారణ జరిపి నీవేదిక అందించాలని మంత్రి కోరారు.

# తాడో పేడో తేల్చుకునేందుకు జిందాల్ నిర్వాసితులు సమాయత్తం



- నేడు బొడ్డవరలో కీలక సమావేశం
- మంత్రి ఆదేశించినా విచారణ నిర్వహించకపోవడంపై ఆగ్రహం

**విజయనగరం (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 31 :**

సమస్యల పరిష్కారం కోసం ఒకవైపు చర్చలు నిర్వహిస్తూ, వేరొక వైపు నిర్వాసితులను మభ్యపెట్టి జిందాల్ పరిశ్రమ ప్రారంభోత్సవానికి ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుండటం పట్ల భూ నిర్వాసిత రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై తాడోపేడో తేల్చుకునేందుకు సమాయత్తం అవుతున్నారు. ప్రభుత్వానిది ముమ్మాటికీ 'ద్వంద్వ వైఖరి' అని, ఇది నమ్మించి మోసం చేసే ప్రయత్నమేనని రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తోంది. తమ భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించేందుకు సోమవారం ఉదయం 9గంటలకు బొడ్డవరలోని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు నివాసం వద్ద జిందాల్ నిర్వాసితులంతా అత్యవసరంగా సమావేశం అవుతున్నారు. ఇటీవల విశాఖపట్నంలో హోంమంత్రి, విజయనగరం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో, ఎమ్మెల్సీ రఘురాజు సమక్షంలో నిర్వాసిత రైతులు, జిందాల్ యాజమాన్యం రెవెన్యూ అధికారుల మధ్య చర్చలు జరిగాయి. ఈ చర్చల్లో భూ పరిహారం, పునరావాసం, ఉద్యోగ హామీ, పెండింగ్ సమస్యల పై విస్తృతంగా చర్చించారు. ఈ చర్చల్లో జిందాల్ అవకతవకలపై విచారణ జరపాలని ఎమ్మెల్సీ హోంమంత్రికి ఫిర్యాదు చేశారు. ఈ అంశంపై విచారణ చేయాలని మంత్రి ఆదేశించారు. ఇంతవరకు ఎటువంటి విచారణ నిర్వహించకపోవడంపై నిర్వాసితులు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు జిందాల్ యాజమాన్యానికి కొమ్ము కాస్తున్నారేమో అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జిందాల్ నిర్వాసితుల సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చినప్పటికీ ఫలితం లేకపోవడం, పరిష్కార దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడం వల్ల నిర్వాసితులు ఆదుర్దా చెందుతున్నారు.

# గాజువాక బస్సు ప్రమాద బాధితులను పరామర్శించిన జిల్లా కలెక్టర్

- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు
- మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన




**విశాఖసిటీ..మే31( మనసులో మాట)**

గాజువాక సమీపంలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంలో గాయపడిన బాధితులను జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆసుపత్రిలో పరామర్శించారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, వారికి అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురు వ్యక్తుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ప్రభుత్వం తరఫున ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించినట్లు వెల్లడించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఆదివారం ఉదయం సుమారు 4:10 గంటల సమయంలో జాతీయ రహదారిపై గాజువాక పోలీస్ స్టేషన్ సమీపంలో రాజమండ్రి నుంచి పార్వతీపురం వెళ్తున్న ఆర్టీసీ బస్సు, రోడ్డుపై పంక్చర్ కారణంగా నిలిచివున్న లారీని ఢీకొన్నట్లు కలెక్టర్ వివరించారు. బస్సులో సుమారు 35 మంది ప్రయాణికులు ఉన్నారని, ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా, ఎనిమిది మంది తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు.

# జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం

## కంచర్ల మీడియా గ్రూప్ ఎండీ అచ్చుతరావు

**విజయనగరం (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 31 :**





ప్రభుత్వానికి, సమాజానికి జర్నలిస్టులే వారధులని, అటువంటి వారి సంక్షేమమే లక్ష్యంగా కంచర్ల మీడియా గ్రూప్ ను ఏర్పాటు చేయడమైనదని మేనేజింగ్ డైరెక్టర్ కంచర్ల అచ్యుతరావు తెలిపారు. విజయనగరంలోని ఒక ప్రైవేటు హోటల్ ఆదివారం కంచర్ల మీడియా గ్రూప్ కు చెందిన 'మనసులో మాట' దినపత్రిక ఉత్తరాంధ్ర విలేకరుల ఆత్మీయ కలయిక ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అచ్చుతరావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విలేకరుల పాత్ర ఎనలేనిదన్నారు. సమాజానికి కళ్ళు, చెవులు వాళ్లేనని, అటువంటి వ్యక్తులు క్రమశిక్షణ, నిబద్ధతతో వ్యవహరిస్తే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందన్నారు. సమాజ బాగు కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అనునిత్యం పరితపిస్తున్న విలేకరుల వ్యక్తిగత జీవితాలు దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నాయని అన్నారు. ఈ పరిస్థితుల్లో వారికి కొంత చేదోడుగా ఉండేందుకు తన వంతుగా ఏదో చేయాలనే తపనతో ఈ రంగంలో అడుగుపెట్టినట్లు తెలిపారు. అందులో భాగంగానే కంచర్ల టీవి, మనసులో మాట దినపత్రిక రూపకల్పన జరిగిందన్నారు.

# శాఫ్ స్టేట్ స్పోర్ట్స్ అకాడమీ ట్రయల్స్‌కు విశాఖలో భారీ స్పందన

(మొదటి పేజీ తరువాయి)

వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులతో ముచ్చటించి వారికి అందిస్తున్న వసతులపై ఆరా తీశారు. 2024-29 కాలానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రత్యేక శిక్షణ అందించేందుకు ఈ ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. 15 నుంచి 19 సంవత్సరాల మధ్య వయస్సు గల అర్హులైన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎంపిక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తూ క్రీడాకారుల శారీరక దారుఢ్యం, ప్రతిభ, సాంకేతిక నైపుణ్యాలు, ఆటలో ప్రదర్శన ఆధారంగా ఎంపిక చేపడుతున్నట్లు వెల్లడించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాశాఖ ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక శిక్షణా క్యాంపులు ఏర్పాటు చేసిందన్నారు. క్రీడాకారులకు లాడ్జింగ్, బోర్డింగ్‌తో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఇటీవల నిర్వహించిన డీఎస్సీ నియామకాలలో 16 వేల ఉద్యోగాల్లో 400 మందికి స్పోర్ట్స్ కోటా ద్వారా అవకాశాలు లభించాయని పేర్కొన్నారు. క్రీడలను అలవాటుగా మార్చుకుంటే యువతకు మంచి భవిష్యత్ అవకాశాలు లభిస్తాయని సూచించారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, కాకినాడ, తిరుపతి, విశాఖపట్నం కేంద్రాలుగా మూడు స్టేట్ స్పోర్ట్స్ అకాడమీలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విశాఖ కేంద్రంలో సైక్లింగ్, అథ్లెటిక్స్, వాటర్ స్పోర్ట్స్‌కు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. వాటర్ స్పోర్ట్స్‌ను గంభీరం ప్రాంతంలో, మిగతా క్రీడలను శాఫ్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

మనసులో మాట
KANCHARLA

# లోక కళ్యాణార్ధం జ్యేష్ట పౌర్ణమి యజ్ఞంలో పాల్గొన్న

## ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్




**ఎలమంచిలి టౌన్, మే31, మనసులో మాట,**

లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ రాంబిల్లి మండలం కొత్తూరు శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ స్వగ్రామంలో ఇంటి వెలవేలపైన గుమ్మడమ్మలు దేవాలయంలో, ఆదివారం నాడు జ్యేష్ట పౌర్ణమి సందర్భంగా శాంతి హోమం నిర్వహించడంతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. దేశ, రాష్ట్ర మరియు నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రత్యేక యజ్ఞ క్రతువును అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ విశేష హోమ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ తో పాటు సుందరపు సతీష్ కుమార్ మరియు సుందరపు రవి కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాదాపు మూడు గంటల పాటు శాస్త్రోక్తంగా సాగిన ఈ యజ్ఞంలో వారు ఆలయ పీఠం వద్ద కూర్చుని విశేష ఆహుతులను సమర్పించారు. ఈ పవిత్ర క్రతువు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య దిగ్విజయంగా సాగింది. స్థానిక వేద పాఠశాల కార్యదర్శి పెద్దింటి సూర్యనారాయణ మూర్తి గారి పర్యవేక్షణలో, పాఠశాల అధ్యాపకులు కులకర్ణి, ఆకొండి సాయి, రాచకొండ శ్రీనివాస శర్మ, భాగవతుల సాయి మరియు వేద పాఠశాల విద్యార్థులు ఈ యజ్ఞంలో పాల్గొని మంత్ర పాఠాలను పఠించారు. జ్యేష్ట పౌర్ణమి వంటి విశిష్ట దినాన ప్రజల క్షేమాన్ని కోరుతూ ప్రజాప్రతినిధులు, వేద పండితులు కలిసి ఇటువంటి మహత్తర కార్యక్రమాన్ని నిర్వహించడంపై స్థానిక భక్తులు మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు.

# మండే ఎండలకు దాహార్తి కేంద్రాలు

## రమాకుమారి




**ఎలమంచిలి టౌన్, మే31,మనసులో మాట,**

మండుతున్న ఎండలకు ప్రజలకు దాహార్తిని తీర్చే విధంగా మజ్జిగ చలివేంద్రం ఉపయోగపడుతుందని రాష్ట్ర బిజెపి కౌన్సిల్ మెంబర్ పిల్లా రమాకుమారి అన్నారు. ఆదివారం నాడు పట్టణంలో హరిజన కాలనీ రామాలయం వద్ద గత నెల రోజుల నుండి నిర్వహిస్తున్న తులసి మజ్జిగ చలివేంద్రము వద్ద మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వేసవి తాతానికి చలివేంద్రాలు ప్రజలకు బాగా ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. మీ కార్యక్రమంలో బిజెపి నాయకులు నక్క శివ శంకర్, కర్రీ జానకిరామ్, సుందరపు బాబ్జి, అత్తిలి నూకరాజు, వియ్యపు సత్తిబాబు, శేషు తదితరులు పాల్గొన్నారు.

# పి.వీ.సునీల్ కుమార్ ను కలిసిన ఆదివాసీ ఉపాధ్యాయ జే ఏ సి

**ఎచ్చెర్ల, మే 31, (మనసులో మాట)**

పి. వీ సునీల్ కుమార్ (ఐపీఎస్. డీజీపీ) ఎయిమ్ ఆఫీస్ నుంచి పిలుపు మేరకు (ఎచ్చెర్ల) శ్రీకాకుళం జిల్లా నుండి అడ్వకేట్ డా. గంజి ఎజ్రా, జిల్లా దళిత ఆదివాసీ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ ఆయనను కలిశారు. వారిలో అధ్యక్షులు,దళిత కవి నూతల పాటి భారత భూషణ్ రాజు, ఉత్తరాంధ్ర మాల ఉద్యోగల సంఘం, అడ్వకేట్ దండాసి రాంబాబు జిల్లా డీ వీ ఎం సీ కమిటీ సభ్యులు, మాజీ కౌన్సిలర్ తోట రాము డీ వీ ఎం సీ సభ్యులు,బహు జన న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోటర్ పి తారక్, భారత్ న్యూస్ కెమెరా మెన్ ఎన్. కిరణ్ కుమార్, ఎస్సీ/ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ప్రింట్ &ఎలక్ట్రనిక్ )అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చర్చికి వచ్చిన విషయాలు ముఖ్యంగా



1. జిల్లా లోని సమస్య గురించి
2. జిల్లా లోని దళిత నాయకుల గురించి
3. జిల్లా లోని రాజకీయ్య పార్టీల గురించి
4. జిల్లా లోని దళిత క్రిస్టియన్ గురించి ప్రధానంగా అడిగి తెలుసు కొన్నారని గంజి ఎజ్రా "మనసులో మాట" ప్రతినిధితో పంచుకున్నారు

# పౌరులు అందరు ఒక్కటిగా ఉండాలి....

## డివిఎంసి జిల్లా కమిటీ సభ్యులు బొడ్డేడ అప్పారావు.....




**అనకాపల్లి రూరల్, మే 31 (మనసులో మాట):**

రాజ్యాంగం ద్వారా దేశంలో ఉన్న పౌరులు తమ హక్కులను తెలుసుకొని మంచిగా, సమతాభావముగా ఉండాలని డీవీఎంసీ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డేడ అప్పారావు పిలుపునిచ్చారు. ప్రతి నెల చివరిలో గ్రామాలలోని హరిజన వాడలలో ప్రభుత్వ అధికారులతో కలిసి పౌరహక్కులను ప్రజలకు తెలియజేసి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని ఉద్దేశంతో అనకాపల్లి మండలం మామిడిపాలెం దళిత కాలనీలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా రాజ్యాంగనేత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటమునకు పూజలు చేసి నివాళులు అర్పించారు. తహసీల్దారు తరపున సిద్దేశ్వరావు సభాధ్యక్షులుగా వ్యవహరించి మాట్లాడుతూ రెవెన్యూ విభాగమునకు సంబంధించి అంశాలను వివరించారు. పోలీసు విభాగం నుండి విచ్చేసిన ఏఎస్ఐ భూలోకరావు పోలీసుశాఖ ప్రజలకు చేయు వివిధ చట్టాల గురించి అవగానే కల్పించారు. హాస్టల్ వార్డెన్ రామయ్య ప్రభుత్వం ద్వారా నడుచుచున్న హాస్టల్స్, భోజన వసతులు వాటి నుండి అభివృద్ధి వివరించారు. ముఖ్య అతిధిగా వచ్చిన డీవీఎంసీ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డేడ అప్పారావు మాట్లాడుతూ అందరు కుల, మతాలకు అతీతముగా సమతా భావముతో మెలగాలని అన్నారు. జిల్లా కలెక్టర్ సహకారంతో హరిజన, గిరిజనులకు అట్రాసిటీ కేసులలోను, ప్రభుత్వం ఇస్తున్న అన్ని పధకాలద్వారా అభివృద్ధి చదువుతుందన్నారు. పార్కులో ఆట పరికరములు, సీసీరోడ్లు, పైప్ లైన్లు వేసినపుడు పాడైనందున రిపేర్, డ్రైన్, కరెంటు లేని సమయంలో మంచినీటి కొరకు మంచినీటి బోర్ ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు.

# సిటీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన

**నర్సీపట్నం రూరల్, మే 31, (మనసులో మాట) :**

నర్సీపట్నం సిటీ క్లబ్ కార్యవర్గం, సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న రక్త నిల్వల కొరతను అధిగమించేందుకు రక్తదాన శిబిరాలు నిర్వహించాలని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఇచ్చిన పిలుపు మేరకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు సిటీ క్లబ్ అధ్యక్షుడు పల్లా దొరబాబు తెలిపారు.



ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు, యువత స్వచ్ఛందంగా శిబిరానికి తరలివచ్చి రక్తదానం చేశారు. రక్తదానం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు సకాలంలో రక్తం అందించవచ్చని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానంలో పాల్గొనాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పెడిరెడ్ల చింతల పాత్రుడు (చింతూ), రాజేష్ రెస్టారెంట్ బైపురెడ్డి రాజేష్, సుతాపల్లి శ్రావణ్, మీసాల సుబ్బన్నతో పాటు పలువురు రక్తదాతలు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు. రక్తదానానికి సుమారు 60 మంది కి పైగా యువత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువత నుంచి లభించిన స్పందన పట్ల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు.

# డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**అరకులోయ, మే 31 (మనసులో మాట):**



అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతి రావు తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థిని,విద్యార్థులు అందరూ అడ్మిషన్లకుదరఖాస్తుచేసుకోవాలని కోరారు. మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ హిస్టరీ, పోల్టికల్ సైన్స్,బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్, బీకాం జనరల్ బీఎస్సీ కంప్యూటర్ సైన్స్, బీఎస్సీజువాలజీ,కెమిస్ట్రీ,ఫిజిక్స్,బోటనీ,బీఎస్సీ మ్యాథమెటిక్స్ వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

కళాశాలలో అనుభవజ్ఞులైన నెట్, ఏపీ సెట్, పీహెచ్‌డీ అర్హత కలిగిన అధ్యాపక బృందం సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఆధునిక కంప్యూటర్ ల్యాబ్స్, గ్రంథాలయం విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగాల కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు, సర్టిఫికెట్ కోర్సులు కూడా అందిస్తున్నారన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ సదాఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెంటనే అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. వివరాలకు కళాశాల కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

# నిర్వాసితులకు న్యాయం చేయాలి : సీపీఎం



- **భూ నష్టపరిహారం, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వెంటనే ప్రకటించాలని డిమాండ్**

**రాంబిల్లి మే 31 మనసులో మాట**

రాంబిల్లి మండలంలోని జెడ్ చింతువా, ఎం.చింతువా తదితర రెవెన్యూ గ్రామాల్లో రెన్యూ సోలార్, గూగుల్ డేటా సెంటర్ పరిశ్రమలకు భూములు ఇచ్చిన నిర్వాసిత ప్రాంతాల్లో సీపీఎం నాయకులు ఆదివారం పర్యటించారు. పార్టీ జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, మండల కార్యదర్శి జి.దేవుడు నాయుడు, నాయకుడు వై.రాము బృందం కంపెనీల పరిసర ప్రాంతాలను సందర్శించి నిర్వాసితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ సుమారు 400 ఎకరాల భూములను ఈ రెండు కంపెనీల కోసం సేకరించినప్పటికీ నిర్వాసితులకు ఇప్పటికీ పూర్తిస్థాయిలో భూ నష్టపరిహారం అందలేదన్నారు. వేలాది కొబ్బరి, జీడిమామిడి చెట్లు, బోర్లు, నుయ్యిలకు సంబంధించి పూర్తి పరిహారం చెల్లించకుండా అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. భూములు కోల్పోయిన ఆరు గ్రామాల నిర్వాసితులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన పాలకులు, ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు.

పరిశ్రమల కారణంగా పూర్తిస్థాయిలో నిర్వాసితులైన మత్స్యకారులు, సన్నకారు రైతులకు వెంటనే ఆర్ అండ్ ఆర్ (పునరావాస, పునరుద్ధరణ) ప్యాకేజీ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# మన్ కీ బాత్ మోడీజీ కార్యక్రమంలో ఎం వి ఆర్

- **మోడీజీ ఆలోచనలు, అభిప్రాయాలు ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలి ...**
- **ప్రముఖ సంఘ సేవకులు, పారిశ్రామికవేత్త, బిజెపి నాయకులు ముత్యాల వెంకటేశ్వరరావు....**




**అనకాపల్లి రూరల్, మే 31 (మనసులో మాట):**

దేశ ప్రధాని, ప్రపంచ నాయకులు నరేంద్ర మోడీ నిర్వహించిన 134వ మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు, పారిశ్రామికవేత్త, రాష్ట్ర బిజెపి నాయకులు ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) పిలుపునిచ్చారు. ఆదివారం ముత్యాల వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు ఎంవిఆర్ చారిటబుల్ ట్రస్ట్ అలాగే ఎం.వి.ఆర్ యువసేన సభ్యులతో ప్రధాని స్వయంగా నిర్వహించిన మన్ కీ బాత్ (మనసులో మాట) కార్యక్రమంను కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలోవెంకటేశ్వరరావుస్వయంగా పాల్గొని మాట్లాడుతూ నరేంద్ర మోడీ మన్ కీ బాత్ రేడియో కార్యక్రమం 2014 అక్టోబర్ 3న నుంచి ప్రారంభించారన్నారు. ప్రధాని మోదీ ఈ వినూత్న కార్యక్రమం ద్వారా దేశ ప్రజలను ప్రత్యక్షంగా కలిసి తమ అభిప్రాయాలను పంచుకోవడం ముఖ్య ఉద్దేశమన్నారు. దేశ ప్రజలకు అనేక ముఖ్య అంశాలను ప్రజల అభిప్రాయంలో పాలు పంచుకోవడం ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించడం తద్వారా ప్రజలకు ఏది అవసరమో గుర్తించి అమలు చేయడం కేవలం మోడీకే సాధ్యమన్నారు. మన్ కి బాత్ ముఖ్య ఉద్దేశ్యం ప్రజలతో నేరుగా సంభాషించడం,దేశంలో జరుగుతున్న సానుకూల మార్పులు, సామాజిక కార్యక్రమాలు, యువత విజయాలు, పర్యావరణ పరిరక్షణ, క్రీడలు, విజ్ఞానం వంటి అంశాలలో ప్రజలలో చైతన్యం తీసుకురావడం అని వివరించారు. మోడీజీ దేశ అభివృద్ధి కోసం కష్టపడుటలో భాగంగా మనము కూడా పాలు పంచుకోవాలని వెంకటేశ్వరరావు కోరారు. ఎం.వి.ఆర్ ఆదేశాల మేరకు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఎం వి ఆర్ అభిమానులు జిల్లాలో పలు ప్రాంతాలలో మన్ కీ బాత్ కార్యక్రమంలో పాలు పంచుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, ఎంవిఆర్ యువసేన సభ్యులు, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 287 మంది బూత్ ఏజెంట్లకు శిక్షణా కార్యక్రమం

**పాలకొండ, మే31,మనసులో మాట :**



పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలకొండ ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఉన్న ఏఎంజీ కన్వెన్షన్ హాల్ లొ ఆదివారం ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్ ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు విశ్వాసరాయి కళావతి అధ్యక్షతన 287 మంది బూత్ ఏజెంట్లకు శిక్షణా కార్యక్రమం లొ ఎస్. ఐ. ఆర్ ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది .ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పార్టీ నాయకులు అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని,అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుండి తొలగిపోకుండా పార్టీ శ్రేణులు గ్రామ స్థాయిలో ఇంటింటికి వెళ్లి పరిశీలన చేయాలని అన్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పరీక్షిత్ రాజ్ మాట్లాడుతూ బూత్ స్థాయి బలోపేతమే పార్టీ విజయానికి అసలైన బలం అని అన్నారు.మాజీ శాసనసభ్యులు విశ్వాసరాయి కళావతి మాట్లాడుతూ పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి బూత్‌లో పార్టీని మరింత బలోపేతం చేయాలని,రానున్న ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని అన్నారు.

# 2వ వార్డు బీసీ కాలనీలో తీరిన కరెంటు కష్టాలు

**నర్సీపట్నం రూరల్, మే 31, (మనసులో మాట) :**



గత కొంతకాలంగా లో ఓల్టేజీ సమస్యతో బాధపడుతూ, వేసవికాలంలో విద్యుత్ ఉపకరణాలు పనిచేయక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న మున్సిపాలిటీలోని రెండవ వార్డు బీసీ కాలనీ వాసులు విద్యుత్ సమస్య నుండి గట్టెక్కారు. బీసీ కాలనీలో శివాలయం వద్ద నూతన ట్రాన్స్ఫార్మర్ ఆదివారం ఏర్పాటు చేయడంతో కాలనీ వాసులు ఊపిరి పీల్చుకున్నారు. ఓవర్ లోడ్, లో వోల్టేజితో బాధపడుతున్న కాలనీవాసుల సమస్యను పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి, వార్డు ఇంచార్జ్ లాల మురళీకృష్ణ స్పీకర్ అయ్యన్నపాత్రుడు దృష్టికి తీసుకువెళ్లారు. సానుకూలంగా స్పందించిన స్పీకర్ చొరవతో విద్యుత్ శాఖ అధికారులు క్రొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారని మురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

మనసులో మాట

# చేసిన సేవలే నిజమైన గుర్తింపును, గౌరవాన్ని అందిస్తాయి





- **జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డికి ఆత్మీయ వీడ్కోలు**

**పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి , మే 31:**

పార్వతీపురం మన్యం జిల్లా పరిపాలనలో సమర్థవంతమైన సేవలు అందించి ఇటీవల ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ శాఖకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా బదిలీ అయిన జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డికి జిల్లా కలెక్టరేట్‌లోని రెవెన్యూ క్లినిక్ మందిరంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఉన్నతాధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున హాజరై ఆయన సేవలను కొనియాడుతూ ఆత్మీయంగా సన్మానించారు. జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ యశ్వంత్ కుమార్ రెడ్డి జిల్లాలో పనిచేసిన కాలంలో ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలు, పరిపాలనా వ్యవస్థ బలోపేతానికి విశేష కృషి చేశారని ప్రశంసించారు. విధి నిర్వహణలో నిబద్ధత, ప్రజల పట్ల బాధ్యతాయుత వైఖరి, సహచర అధికారులతో సమన్వయం ఆయనను ప్రత్యేక అధికారిగా నిలబెట్టాయని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి మాట్లాడుతూ మనిషి జీవితంలో పదవులు, హోదాలు తాత్కాలికమైనవే. అయితే సమాజం కోసం చేసిన సేవలు, ప్రజల హృదయాల్లో సంపాదించుకున్న మంచి పేరు శాశ్వతంగా నిలిచిపోతాయి. నిస్వార్థంగా చేసిన ప్రతి మంచి పని, అందించిన ప్రతి సేవ మన వ్యక్తిత్వానికి అద్దం పడుతుంది. కాలం గడిచినా పదవులు మారినా, చేసిన సేవల ద్వారా సంపాదించిన గౌరవం,గుర్తింపు ఎప్పటికీ చెరగవు. అందుకే ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తూ, ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవలందించాలి.

# మహానాడు సక్సెస్ చేసిన వారిని అభినందించిన ఎంపీ కలిశెట్టి

**ఎచ్చర్ల, మే 31, (మనసులో మాట):**

ఎచ్చర్ల నియోజకవర్గం ,రణస్థలం మండలం 12 పంచాయితిలలో, క్లస్టర్ 7 లో జరిగిన మినీ మహానాడు ఉత్సవాల్లో అత్యంత అద్భుతంగా నిర్వహించినందుకు విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, టీడీపీ 4 మండలపార్టీ అధ్యక్షులు, జిల్లా పూర్వ అధ్యక్షులు చౌదరి బాబ్జి, లంక శ్యాము, లంక ప్రభ, కలిశెట్టి సూర్యనారాయణ మరియు క్లస్టర్ ఇంచార్జ్లు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీ పిన్నింటి వెంకట భానోజీనాయుడుని ఘనంగా సన్మానించారు. పార్టీ కోసం కష్టపడే వారిని సన్మానించడం, సత్కరించడం ఎంపి అప్పలనాయుడి నైజం . అందుకే నియోజకవర్గంలో మొదటినుండి నిరుత్సాహంగా ఉన్న సీనియర్ నాయకులు మొదలుకొని కిందిస్థాయి కార్యకర్తల వరకు ఒకే త్రాటిపై నడిపించడం వల్లనే ఆయన తెదేపా జాతీయ అధికార ప్రతినిధిగా ఉన్నతమైన స్థాయిలో ఉన్నారని పలువురు ప్రశంసిస్తున్నారు.



# 9వార్డు లలో తాగునీటి సరఫరాకు ఆటంకం

**పాలకొండ,మే31,మనసులోమాట:**

స్థానిక నగర పంచాయతీ పరిధిలోని వెంకంపేట ఓవర్ హెడ్ ట్యాంక్ వాల్వ్ దెబ్బతినడంతో అత్యవసర మరమ్మత్తు పనులు కొనసాగుతున్నాయి. ఈ కారణంగా నేడు, రేపు 1, 2, 10, 11, 13, 14, 18, 19 20వ వార్డులకు తాగునీటి సరఫరా నిలిపివేయబడుతుంది.

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత వార్డులలో నీటి ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా ఏర్పాటు చేయబడుతుంది. మరమ్మత్తు పనులు పూర్తయిన వెంటనే సాధారణ నీటి సరఫరా పునరుద్ధరించబడుతుంది.

అందువల్ల ఆయా వార్డుల ప్రజలు సహకరించి, నీటిని పొదుపుగా వినియోగించుకోవలసిందిగా కమిషనర్ రత్నరాజు కోరారు.



# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం




**పాలకొండ, మే31,మనసులో మాట:**

మే 31 ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఏ పీ వాలంటరీ హెల్త్ అసోసియేషన్ గుంటూరు వారి సౌజన్యం తో, స్థానిక జన చేతన సంస్థ ఆధ్వర్యం లో ఆదివారం ఉదయం పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ మండలం కొండాపురం కూడలిల్లో భవన కార్మికులకు, తుడ్డలి, పల్లాపురం గ్రామ పరిసరాల్లో ఉపాధి హామీ కూలీలకు "ప్రాణాలను పీల్చేస్తున్న పొగాకు" 2026 సంవత్సరం అంశం(థీమ్)"నికోటిన్, పొగాకు ఆకర్షణ ముసుగును తొలగిద్దాం పొగాకు వ్యసనాన్ని అరికడదాం" అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ముందుగా పొగాకు రహిత సమాజం కోసం మనం పాటించాల్సిన నియమాలు, ఉత్తమమార్గాలు,ధూమపానం, పొగాకు వల్ల కలిగే ఇబ్బందులు, పర్యావరణంపై ప్రభావం, పేదరికానికి కారణాలు మొదలైన అంశాలపై జన చేతన ముద్రించిన కరపత్రాలను అందరికీ పంచడం జరిగింది. ఈ సందర్భంగా జన చేతన కోఆర్డినేటర్ ఎం. సరస్వతి మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులు అయిన చుట్ట, బీడీ, సిగరెట్, గుట్కా, జరద, నశం, ఖైనీ, హుక్కా మొదలైనవి పీల్చడం,నమలడం అనే అలవాటు క్రమేపీ తప్పనిసరి వ్యసనంగా మారి ప్రాణాంతక వ్యాధులకు గురి చేస్తుందని అన్నారు.

# ఘనంగా ముగిసిన ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం





- **క్రీడాకారులకు పౌష్టికాహారం, సర్టిఫికెట్ల పంపిణీ**

**నర్సీపట్నం రూరల్, మే 31, ( మనసులో మాట) :**

నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సారథ్యంలో నెల రోజుల పాటు నిర్వహించిన ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో క్రీడాకారులకు సర్టిఫికెట్లను జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ రాజాన వీర సూర్యచంద్ర పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ, క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం, క్రీడా సంస్థలతో పాటు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చే వ్యక్తుల సహకారం ఎంతో అవసరమన్నారు. నెలరోజుల పాటు క్రీడాకారులకు పౌష్టికాహారం అందించి వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపిన డాక్టర్ వెలగా వెంకట కృష్ణారావును ప్రత్యేకంగా అభినందించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల యువత క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించాలని ఆకాంక్షించారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ వెలగా వెంకటకృష్ణారావు మాట్లాడుతూ ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

# ముగిసిన బాజపా శిక్షణ తరగతులు





- **విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రధాని మోదీ విశాఖకు ఇచ్చిన వరం - రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్**

**గాజువాక (మనసులోమాట )మే 31**

రెండు రోజులు పాటు నిర్వహించిన భారతీయ జనతా పార్టీ జిల్లా స్థాయి పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణా మహా అభియాన్ 2026 తరగతులు నేటితో ముగిసాయి.కూర్మన్నపాలెం దామా కన్వెన్షన్ లో నిర్వహించిన రెండవ రోజు కార్యక్రమనికి రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ముఖ్య అధితి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ కొత్తగా పార్టీలో చేరిన నాయకులను పార్టీ సిద్ధాంతాలను తెలియజేయడానికి ఇటువంటి శిక్షణా తరగతులు ఉపయోగపడతాయని అన్నారు. బీజేపీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని మూడేళ్లకో సారి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
దేశ ప్రధాని నరేంద్ర మోదీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మన్ కీ బాత్ 135 వ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం వీక్షించారు. అభివృద్ధి, సంక్షేమం, దేశ భద్రత వంటి అంశాలను మన్ కీ బాత్ లో ప్రస్తావించారన్నారు.12 సవంత్సరాలు నరేంద్ర మోదీ పరిపాలన పై దేశ వ్యాప్తంగా ఇంటి ఇంటి కి ప్రచారం చేసి ఎగ్జిబిషన్స్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు.అలాగే పర్యావరణ హిత వ్యవసాయం చేయడం, ప్రకృతి వ్యవసాయం పై అవగాహనా కల్పించే విధంగా ప్రతి జిల్లాలో సధస్సు నిర్వహిస్తామని, స్వదేశీ వస్తువులు ను ఉపయోగించే విధంగా కార్యక్రమలు చేపడతామన్నారు.
విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రధాని మోదీ విశాఖకు ఇచ్చిన వరం అని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కి ధన్యవాదాలు తెలిపారు.

## దాతల సహకారంతో బాడంగి గ్రంథాలయానికి 20,000 విలువైన ఇన్వర్టర్ సౌకర్యం




**బొబ్బిలి, మే 31,(మనసులో మాట)**

బాడంగి గ్రంథాలయానికి దాతల సహకారంతో 20 వేల రూపాయల విలువైన ఇన్వర్టర్ ను సమకూర్చారు. బాడంగి గ్రంథాలయంలో చదువుకునే సమయంలో విద్యుత్తు సరఫరా అంతరాయం కలిగినప్పుడు విద్యార్థిని విద్యార్థులకు ,నిరుద్యోగ యువతకు,పాఠకుల ఇబ్బంది దృష్ట్యా బాడంగి గ్రంథాలయాధికారి ఆర్. దుర్గా ప్రసాద్ మరియు బాడంగి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ముఖ్య సభ్యులు, ఉపాధ్యాయులు అయిన వై.రవిబాబు దాతలను సంప్రదించగా బాడంగి గ్రంథాలయానికి ఇన్వర్టర్ సౌకర్యం కల్పించుకొనుటకు గాను కీ,,శే,,డా,,రెడ్డి సత్యారావు సావిత్రమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు, మరియు బాడంగి గ్రామ సర్పంచ్ కండి రమేష్, బాడంగి జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు విజయకుమారి, బాడంగి గ్రామ వాస్తవ్యులు అయిన బోను వెంకటరమణ వారి తండ్రీ గారైన కీ,,శే,, బోను అప్పలస్వామి జ్ఞాపకార్థం మరియు బాడంగి వాస్తవ్యులైన విశ్రాంతి ఉపాధ్యాయులైన దాలినాయుడు మాస్టర్, భీమవరం వాస్తవ్యులైన విశ్రాంతి ఉపాధ్యాయులు చప్ప తిరుపతి నాయుడు మాస్టర్ పైన పేర్కొన్న దాతల సహకారంతో బాడంగి గ్రంథాలయానికి 200Ah సపోర్ట్ కలిగిన బ్యాటరీ మరియు 1200 hb సపోర్ట్ కలిగిన ఇన్వర్టర్ బాక్స్ కలిపి మొత్తం 20,000రూపాయలకి పై విలువ కలిగిన ఇన్వర్టర్ ను సమకూర్చారు. దాతలు అందించిన సహాయ సహకారాలకు బాడంగి గ్రంథాలయం తరుపున వారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠకులు,విద్యార్థిని విద్యార్థులు, పోటీ పరీక్షల ఉద్యోగార్థులు పాల్గొన్నారు

# ధారభోగాపురంలో ఎమ్మెల్యే విజయ్ కుమార్ ఆకస్మిక పర్యటన





- **డ్రైనేజీ సమస్యకు తక్షణ పరిష్కారం – పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన**

**రాంబిల్లి మే 31 మనసులో మాట**

అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గంలోని రాంబిల్లి మండలం ధారభోగాపురం గ్రామంలో ఆదివారం యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పర్యటించారు. గ్రామంలో నెలకొన్న పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించిన ఆయన, కొన్ని ప్రాంతాల్లో ప్రజలు ఇళ్లలో వినియోగించిన మురుగు నీటిని రహదారి పక్కన వదులుతున్న విషయాన్ని గమనించారు.
దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జేసీబీ యంత్రాన్ని ఏర్పాటు చేయించి, డ్రైనేజీ నీరు సక్రమంగా వెళ్లేలా మార్గాన్ని సరిచేయించారు. సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.
అనంతరం గ్రామస్తులతో మాట్లాడిన ఎమ్మెల్యే విజయ్ కుమార్, పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యకరమైన జీవనానికి పునాది అని పేర్కొన్నారు. "మన ఇల్లు, మన వీధి, మన గ్రామం, మన రహదారులు శుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి. పరిశుభ్రత పాటిస్తే అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండగలుగుతాం" అని ఆయన సూచించారు.
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, గ్రామాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, గ్రామాల్లో పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.

# పొగాకు వాడకంతో అనారోగ్య సమస్యలు

## : డిఎంహెచ్ఓ, ఎన్.సి.డి పిఓ

**పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి ,మే31:**




పొగాకు వ్యసనాల అలవాటుతో అనారోగ్య సమస్యలు ఏర్పడి జీవితాలు దుర్బలమవుతాయని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు, జిల్లా ఎన్.సి.డి పిఓ డా టి. జగన్ మోహనరావు తెలిపారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పార్వతీపురంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిఎంహెచ్ఓ ఆదేశాల మేరకు వైద్యారోగ్యశాఖ అధికారులు, ఈగల్ టీమ్, ఎన్జీవో లు కలిసి పాల్గొని పొగాకు వ్యతిరేక స్లోగన్స్ తో అవగాహన కల్పించారు. స్థానిక యువత, ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డాక్టర్ జగన్ మోహన్ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల ఊపిరితిత్తులు, నోరు, గొంతు, అన్నవాహిక బాగాలలో పుండ్లు ఏర్పడి భయంకరమైన క్యాన్సర్ లాంటి వ్యాధులకు దారితీస్తుందని, గుండె, శ్వాసకోస వ్యాదులు, పక్షవాతం, సంతానోత్పత్తి కణాలు దెబ్బతినడం మొదలగు దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలియజేశారు. ఎన్.సి.డి 4.0 సర్వే లో సుమారు 284 మందిలో నోటి క్యాన్సర్ అనుమానిత లక్షణాలు గుర్తించడం జరిగిందనీ,ఇంకా సంఖ్య పెరిగే అవకాశం ఉందనీ ఆందోళన వ్యక్తం చేశారు.

# తీరంలో సందడి చేసిన పర్యాటకులు

**ఎస్. రాయవరం, మే 31,(మనసులో మాట):**





ఎస్. రాయవరంమండలం రేవుపోలవరం సముద్రతీరానికి ఆదివారం పెద్దసంఖ్యలో పర్యాటకులు తరలిరావటంతో సముద్రతీరమంతా సందడిగా మారింది. మండుతున్న ఎండలుతో కాసేపు సముద్ర అలలచల్లని గాలులు తో స్వేద తీర్చుకునేందుకు సుదూర ప్రాంతాలునుండి పర్యాటకులు తరలివచ్చారు. సముద్రతీరంలో ఉల్లాసంగా గడుపుతూ తీరంలోని అందాలను ఆశ్వాదించారు. సముద్ర మధ్యలో ఉన్న జెట్టీపై నుండి సముద్రపు అందాలను వీక్షించారు. సముద్రతీరంలో జలకాలాడుతూ సరదాగా స్నేహితులు, కుటుంబ సభ్యులు తో గడిపారు. సముద్రతీరం వెంబడి పర్యాటకులు సందడి నెలకొంది. తీరంలో పెంటకోట మెరైన్ పోలీసులు గస్తీ ఏర్పాటు చేసారు.

# విధి నిర్వహణలో ఉన్న హోంగార్డుపై దాడి దురదృష్టకరం

## -హోం మంత్రి అనిత





**విశాఖసిటీ..మే31( మనసులో మాట)**

విధి నిర్వహణలో ఉన్న హోంగార్డు వెంకటరమణపై కత్తితో దాడి జరగడం అత్యంత దురదృష్టకరమని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. లంకెలపాలెం వద్ద విధులు నిర్వర్తిస్తున్న సమయంలో దుండగుల దాడికి గురై గాయపడిన హోంగార్డు వెంకటరమణ ప్రస్తుతం షీలా నగర్ కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఆదివారం ఆసుపత్రికి వెళ్లిన హోం మంత్రి అనిత, వెంకటరమణను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. చికిత్సకు సంబంధించిన వివరాలను తెలుసుకోవడంతో పాటు కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం తరపున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న హోంగార్డు వెంకటరమణపై కత్తితో దాడి చేయడం తీవ్రంగా ఖండించదగిన చర్య అని అన్నారు. ఈ ఘటనలో ఆయనకు తీవ్ర గాయాలు అయినప్పటికీ, పోలీసులు వెంటనే స్పందించి ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారని తెలిపారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో వెంకటరమణ చికిత్స పొందుతున్నారని చెప్పారు.

ఘటనకు పాల్పడిన నిందితులను ఇప్పటికే పోలీసులు అరెస్టు చేశారని, వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసు శాఖ మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తుందని, అవసరమైన పటిష్ట చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

# ప్రముఖ నటుడు కృష.. జయంతి

**విశాఖపట్నం, మనసులోమాట , మే 31:**

హీరో కృష్ణ 83వ జయంతి వేడుకలు ఘనంగా ఆదివారం గ్రీన్ సిటీలో ఘనంగా జరిగాయి. ముందుగా హీరో కృష్ణ చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. నిర్వాహకులు, ప్రముఖ వ్యాపారవేత్త బావినేని సురేష్ ఆధ్వర్యంలో రోటరీ బ్లడ్ సెంటర్ ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. 83వ జయంతి సందర్భంగా 83 యూనిట్ల రక్తం హీరో కృష్ణ, మహేష్ బాబు అభిమానులతో పాటు గ్రీన్ సిటీ రెసిడెన్షియల్ రక్తదాతలు రక్తాన్ని అందించి ఆదర్శంగా నిలిచారు. ప్రతి




ఏడాది మాదిరిగా ఈ ఏడాది కూడా రక్తదానం కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. సరైన సమయానికి రక్తం అందక అనేకమంది మృత్యువాత పడుతున్నారని ఈ తరుణంలో అభిమానులు, గ్రీన్ సిటీ రెసిడెన్సియల్ వారు సామాజిక స్పృహతో రక్తదానం చేశాతన్నారు.

# మనవడు కాజేసిన ఆస్తి పత్రాలను సీపీ చొరవతో వృద్ధురాలి చెంతకు...

**విశాఖపట్నం, మనసులోమాట , మే 31:**

వృద్ధురాలి వద్ద ఉండాల్సిన ఆస్తి పత్రాలను ఆమె మనవడు కాజేయడంతో వృద్ధురాలు పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రతబాగ్చిను ఆశ్రయించారు. ఆదివారం వెలుగులోకి వచ్చిన ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. డాబాగార్డెన్స్, లలితా కాలనీలో నివాసముంటున్న రజియా బేగం (68), తన కొడుకు మృతి చెందడంతో మనవడు మూసిన్ వద్ద ఉండేది. ఈ నేపథ్యంలో మూసిన్, రజియా బేగం వద్దనున్న ఆస్తి పత్రాలు కాజేశాడు. పలుమార్లు రజియా బేగం తన ఆస్తి పత్రాలు ఇవ్వాలంటూ మూసిన్ ను అడగగా, తన నాన్నమ్మ



మాటలను మూసిన్ నిరాకరించారు. దీంతో చేసేది ఏమీ లేక ఈనెల 20న రజియా బేగం, జరిగిన విషయాన్ని పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన సిపి, సమస్యను పరిష్కరించాలంటూ టూటౌన్ సీఐ వీవీసీఎం ఎర్రం నాయుడుకు ఆదేశించారు. సీఐ ఎర్రం నాయుడు, ఎస్ఐ శ్రీలక్ష్మి, పెద్దల సమక్షంలో ఇరువురికి పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం మూసిన్ వద్ద ఉన్న ఆస్తి పత్రాలను రజియా బేగంకు అందేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా రజియా బేగం సిపి శంఖబ్రతబాగ్చి, సీఐ ఎర్రం నాయుడు, ఎస్ఐ శ్రీలక్ష్మి లకు కృతజ్ఞతలు తెలిపారు. పోలీసుల చొరవతోనే తన ఆస్తి పత్రాలు కాపాడుకోగలిగానని రజియా బేగం ఆనందం వ్యక్తం చేశారు.

# ఎరువుల ధరలు పెంపుతో కేంద్రం రైతుల నడ్డి విరుస్తోంది

- **రైతు సంఘం నేత కిల్లంపల్లి రామారావు**



**నెల్లిమర్ల, మే 31, (మనసులో మాట)**

ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న తరుణంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎరువుల ధరలను విపరీతంగా పెంచి రైతులపై అదనపు భారం మోపడం దారుణమని రైతు సంఘం నాయకులు కిల్లంపల్లి రామారావు మండిపడ్డారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ క్రింది ముఖ్య విషయాలను వెల్లడించారు. కేవలం మే నెలలోనే కాంప్లెక్స్ ఎరువుల ధరలను కంపెనీలు రెండు సార్లు పెంచాయని, ఒక్కో బస్తాపై రూ. 800 నుండి రూ. 1000 వరకు భారం వేశాయని ఆరోపించారు. యుద్ధం, ముడిసరుకుల కొరత, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలను సాకుగా చూపి కంపెనీలు ఇష్టారాజ్యంగా ధరలు పెంచుతుంటే కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ నియంత్రించకుండా చోద్యం చూస్తోందని విమర్శించారు. రాష్ట్రంలోని టీడీపి కూటమి ప్రభుత్వం రైతులకు ఎరువుల వాడకం తగ్గించాలని చెబుతోందే తప్ప, కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ధరలను తగ్గించే ప్రయత్నం చేయడం లేదని ధ్వజమెత్తారు. ఇప్పటికే సబ్సిడీలు తగ్గించి, ధరలు పెంచడం వల్ల పెట్టుబడి వ్యయం పెరిగి రైతులు వ్యవసాయం చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. తక్షణమే పెంచిన ఎరువుల ధరలను తగ్గించి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఉద్యోగ విరమణ చేసిన పోలీసులకు ఆత్మీయ వీడ్కోలు



**విజయనగరం, మే 31 (మనసులో మాట) :**

సుదీర్ఘ కాలం పోలీసుశాఖలో బాధ్యతాయుతంగా, ఎంతో క్రమ శిక్షణతో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన పోలీసు కంట్రోల్ రూం ఎఎస్ఐ మీసాల గోపీకృష్ణ, జిల్లా సాయుధ దళం ఎఆర్ఎస్ఐ బొత్స అప్పారావు, పూసపాటిరేగ హెడ్ కానిస్టేబులు నల్ల శ్రీనివాసరావు, పూసపాటిరేగ కానిస్టేబులు సయ్యద్ సలీంలను ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా సత్కరించి, ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు విధులను ఎంతో సమర్థవంతంగా నిర్వహించి, పోలీసుశాఖకు క్రమశిక్షణతో సుదీర్ఘంగా సేవలందించడం అభినందనీయమన్నారు. ఉద్యోగ విరమణ తరువాత సమయాన్ని కుటుంబ సభ్యులతోను, ఎంచుకున్న రంగంలో మరింత ప్రగతిని సాధించేందుకు వినియోగించుకోవాలన్నారు. పోలీసు ఉద్యోగుల కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ తరుపున చెక్ లను, జ్ఞాపికలను ఎస్పీ అందజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ డిఎస్పీ ఈ. కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మనసులోమాట KANCHARLA


# అడ్డాకులే ఆదివాసుల జీవనాధారం

## మద్దతు ధర కల్పించి గిరిజనులను ఆదుకోవాలి?









- **అడ్డాకులతో ఆదివాసులకు ఏళ్లనటి సంబంధాలు?**

**హుకుంపేట మే 31 మనసులో మాట**

అల్లూరి జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల జీవన విధానం ప్రకృతితో ముడిపడి ఉంది. తరతరాలుగా కొండపోడు సాగు, అటవీ ఉత్పత్తుల సేకరణనే జీవనాధారంగా చేసుకుని గిరిజనులు జీవిస్తున్నారు. అందులో అడ్డాకుల సేకరణ వారికి ప్రధాన ఉపాధి మార్గంగా కొనసాగుతోంది. అయితే అడ్డాకులకు సరైన మార్కెట్, మద్దతు ధర లేకపోవడంతో గిరిజనులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఏజెన్సీ ప్రాంతంలోని అడవుల్లో లభించే అడ్డాకులను గిరిజనులు సేకరించి, వాటిని ఒకదానికొకటి అల్లి, వారం రోజుల పాటు ఎండబెట్టి కట్టలుగా తయారు చేస్తారు. అనంతరం వాటిని శనివారం వరకు సంతలో మార్కెట్లకు విక్రయిస్తారు. కావిడి 800 నుంచి 1500 వరకు కొనుగోలు చేపడతారు. మూడు వారల కృషి వాళ్లు ప్రయాసానికి కూడా కూలి సరిపోదు. పొట్టకూటి కోసం అడవుల్లో ప్రయాణాలు ఏళ్ల తరబడి కష్టం కష్టంగానే మిగిలిపోతుంది. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఆదివాసుల జీవన విధానాన్ని ఒక నాంది పలకటం లేదు.ఈ అడ్డాకులతో తయారుచేసే విస్తరాకులను హోటళ్లు, శుభకార్యాలు, భోజన పందిళ్లలో విస్తృతంగా ఉపయోగిస్తుంటారు. అడ్డాకులపై భోజనం చేయడం ఆరోగ్యకరమే కాకుండా సంప్రదాయ సంస్కృతిని గుర్తుచేసే ప్రత్యేక అనుభూతిని కలిగిస్తుందని స్థానికులు చెబుతున్నారు.

ప్రస్తుతం ప్లాస్టిక్, పేపర్ ప్లేట్ల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సహజసిద్ధమైన అడ్డాకుల ప్రాధాన్యం మరింత పెరిగిందని గిరిజనులు పేర్కొంటున్నారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయంగా అడ్డాకులను ప్రోత్సహిస్తే గిరిజన కుటుంబాలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

గిరిజన సంఘం అభిప్రాయం

ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి టి. కృష్ణారావు మాట్లాడుతూ, "అడ్డాకులు ఆదివాసుల జీవనంతో విడదీయరాని అనుబంధం కలిగి ఉన్నాయి. గిరిజనులు ఎంతో శ్రమించి అటవీ ఉత్పత్తులను సేకరించి జీవనం సాగిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డాకులకు మద్దతు ధర ప్రకటించి, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలి. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో అడ్డాకుల వినియోగాన్ని ప్రోత్సహించడంతో పాటు గిరిజనుల హక్కులను గౌరవించి వారి జీవనోపాధికి భరోసా కల్పించాలి. అటవీ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇస్తే గిరిజన కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది" అని అన్నారు.

## అగ్ని ప్రమాద భాదిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్



**ఎచ్చెర్ల, మే31, మనసులో మాట:**

ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలం కోటపాలెం (యాత వీది) గ్రామంలో 4 పూరిళ్ళు అగ్నిప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమైన విషయం తెలిసినదే. నేడు సంఘటనా స్థలానికి చేరుకొని భాదిత కుటుంబాలను ఎచ్చెర్ల మాజీ శాసనసభ్యులు గొర్లె కిరణ్ కుమార్ పరామర్శించారు.

ప్రమాదంకి గల కారణాలు భాదిత కుటుంబాలను అడిగి తెలుసుకున్నారు. సుమారు 4 లక్షల రూపాయులు ఆస్తి నష్టం జరిగినట్టు భాదితులు మాజీ ఎమ్మెల్యే కిరణ్ కుమార్ కి వివరించారు. ప్రభుత్వం తరుపున నష్ట పోయిన భాదితలుకు అన్నివిధాల ఆదుకొని, తక్షణ సాయం అందించాలని మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ కోరారు. ఇళ్ళు కాలిపోయిన భాద్యులకు వెంటనే ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. భాదిత కుటుంబాలకు పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. అగ్ని ప్రమాద భాదిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే దుస్తులు,బియ్యం పంపిణీ చేసారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొర్లె జగదీశ్ నాయుడు,ఎంపిటీసి సుంకర కిషోర్ కుమార్, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు గొర్లె తిరుపతి నాయుడు,నాయకులు చౌదరి రాము,మహంతి వెంకటప్పల నాయుడు,పాపారావు,నాగరాజు,జోగా శ్రీనివాసరావు,అల్లంపల్లి లక్ష్మణరావు,కాయితి శ్రీను,సుంకరి సురేష్ కుమార్,బుత్తల సంతు,కాకర అప్పన్న,కాకర ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన నదులు కాలుష్య నిర్మూలనకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు

- **జనసేన నేతలు దూలం గోపి, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరి హరికృష్ణ**

**అనకాపల్లి ప్రతినిధి, మే 31 (మనసు లో మాట ):**




రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రధాన నదుల కాలుష్య నివారణ కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని జనసేన పార్టీ అధికార ప్రతినిధి దూలం గోపి, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరి హరికృష్ణ అన్నారు. స్థానిక రింగ్ రోడ్డులోని జనసేన కార్యాలయం లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడారు మాజీ మంతి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అదేశాల మేర ఈ సమావేశం నిర్వహించినట్టు తెలిపారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నేపథ్యంలో గోదావరి సహా రాష్ట్రంలోని ప్రధాన నదులను కాలుష్య రహితంగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.రాజమహేంద్రవరంలో పవన్ కళ్యాణ్ స్వయంగా గోదావరి పరివాహక ప్రాంతాలను పరిశీలించి, పరిశ్రమలు మరియు మురుగు నీటి వల్ల ఏర్పడుతున్న కాలుష్యంపై ఆందోళన వ్యక్తం చేశారు. పుష్కరాలకు వచ్చే భక్తులు స్వచ్ఛమైన, పవిత్రమైన గోదావరి జలాల్లో స్నానం చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.పర్యావరణ, అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అధ్యక్షతన అత్యున్నత స్థాయి టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయబడిందన్నారు.

మనసులో మాట

# రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, గంజాయి నిర్మూలనపై అవగాహన




**కొయ్యూరు మే 31 (మనసులో మాట):**
మండల కేంద్రమైన కొయ్యూరు వారపు సంతలో రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, మహిళల భద్రత, గంజాయి, నాటు సారా నిర్మూలనపై పోలీసులు విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కొయ్యూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాసరావు, ఎస్ఐ కిషోర్ వర్మ, పోలీస్ సిబ్బందితో కలిసి వారపు సంతను సందర్శించారు. ఈ సందర్భంగా సంతకు వచ్చిన మారుమూల గ్రామాల ప్రజలు, వ్యాపారులు, యువత, మహిళలతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నియమాలను పాటించాలని సీఐ బి. శ్రీనివాసరావు స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.
ఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు కోరారు. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు, పెట్టుబడి ఆఫర్లను నమ్మవద్దని, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు, ఏటీఎం పిన్‌లు ఎవరికీ చెప్పకూడదని స్పష్టం చేశారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సంప్రదించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో కొయ్యూరు ఎస్ఐ కిషోర్ వర్మ, పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మహారాణి అహిల్యాబాయి ఆదర్శనీయురాలు
## - బిజేపి నేత కేఎన్ఆర్

**గాజువాక (మనసులోమాట )మే 31**
భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను కాపాడి న్యాయబద్ధమైన పాలనకు ధర్మ రక్షణకు మారుపేరు గా నిలిచిన మాల్వా మహారాణి శ్రీమతి అహిల్యాబాయి హోల్కర్ అని గాజువాక బిజేపి ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు. మే 31న ఆమె జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని కాపాడిన గొప్ప మహారాణి అని కొనియాడారు. ఆమె సుపరిపాలనాదక్షురాలని అన్నారు. ఆమె అడుగుజాడల్లో నడుస్తూ ప్రధాని మోదీ కూడ సుపరిపాలన అందిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణంరాజు,గూటూరు శంకరరావు,ములకలపల్లి ప్రకాష్, బాటా శ్రీనివాసరావు,సోంబాబు,యువశ్రీ,నాగేశ్వరరావు, తులసీదాస్,శివపార్వతి,వరలక్ష్మి,అనిత,భువనేశ్వరి,జగదీష్,సూరిబాబు,తాతారావు,త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి నుంచి మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు
## : పీహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ హేమలత

**గంట్యాడ, మే 31 ( మనసులో మాట):**
ప్రభుత్వ ఆదేశాల మేరకు మలేరియా నియంత్రణలో భాగంగా జూన్ ఒకటవ తేదీ నుంచి మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు నిర్వహిస్తామని, ఆదివారం గంట్యాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ హేమలత తెలిపారు. జూన్ 1 నుంచి 30వ తేదీ వరకు జరిగే మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు లో భాగంగా మలేరియా నియంత్రణపై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. దోమ కాటు వలన మలేరియా వస్తుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నీరు నిల్వ లేకుండా చూడాలని, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడేగా పాటించాలని డాక్టర్ హేమలత సూచించారు. ఎవరికైనా జ్వరం వస్తే ఆరోగ్య కేంద్రాలకు లేదా ఆరోగ్య ఉపకేంద్రాలకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని ఈ సందర్భంగా వైద్యాధికారిణి డాక్టర్ హేమలత సూచించారు.



# వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**గాజువాక (మనసులోమాట )మే 31**
పెదగంట్యాడ ఫైర్ స్టేషన్ ఎదురుగా ఉన్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పార్టీ పొలిటికల్ అడ్వైజరి కమిటీ సభ్యులు తిప్పల నాగిరెడ్డి , నియోజకవర్గ పరిశీలకులు పసుపులేటి బాలరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీని నిలబెట్టుకోకుండా అన్ని వర్గాలను దారుణంగా మోసం చేసిన చంద్రబాబు రెండేళ్ల రాక్షస పాలనపై జూన్ 4వ తేదీ, 8వ తేదీ, 12వ తేదీన నిరసన కార్యక్రమాలు చేయనున్నట్టు తెలిపారు. వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమంలో భాగంగా జూన్ 4వ తేదీన కూర్మన్నపాలెం, పెదగంట్యాడ, బీ.హెచ్.పీ.వీ జంక్షన్ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేయనున్నమని, జూన్ 8వ తేదీన ప్రజా సంఘాలు, ఇతర పార్టీలతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నామని, జూన్ 12వ తేదీన పాత గాజువాక జంక్షన్ లో భారీ ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు. పార్టీ వార్డు, సచివాలయం కమిటీలు పూర్తి చేసి వెరిఫికేషన్ ప్రక్రియ వేగవంతం చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు, వార్డు అధ్యక్షులు, వార్డు పరిశీలకులు, జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, వార్డు అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మునగపాక శ్రీ వెంకటేశ్వర గీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం



**మునగపాక, మే 31, మనసులో మాట**
మునగపాక శరగడం ఆదినారాయణ కల్లాల దగ్గర మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. శ్రీ సత్తెమ్మ తల్లి పండు సందర్భంగా శ్రీ వెంకటేశ్వర గీతాప్రచార సమితి అధ్యక్షులు పరదేశి నాయుడు ఆధ్వర్యంలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వేసవిలో మునగపాక మీదుగా ఇతర ప్రాంతాలకు వెళ్లే వాహనదారులకు పాదచారులకు ఈ మజ్జిగ చలివేంద్రం ఎంతగానో దోహద పడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్గీయ సరగడం ఆదినారాయణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నెల్లిమర్ల ఎస్ ఐ గా గోపాల్ రావు బాధ్యతల స్వీకరణ



**నెల్లిమర్ల, మే 31, (మనసులో మాట)**

నెల్లిమర్ల మండల నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా జి. గోపాల్ రావు ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ఐ బి. గణేష్ విజయనగరం దిశ పోలీస్ స్టేషన్‌కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో గోపాల్ రావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది, స్థానికులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణే తన ముఖ్య ధ్యేయమని స్పష్టం చేశారు. దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాల అణచివేతకు రాత్రి వేళల్లో గస్తీ (పెట్రోలింగ్) ముమ్మరం చేస్తామన్నారు. యువత తప్పుదోవ పట్టకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచుతామని చెప్పారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారానికి నిష్పక్షపాతంగా పనిచేస్తామన్నారు.

పోలీసులకు, ప్రజలకు మధ్య సత్సంబంధాలు ఉండాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించిన ఎస్ఐ, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారంలో విశాఖ పోర్ట్ దే అగ్రస్థానం.. నేషనల్ కన్వెన్షన్ లో విపిఏ సెక్రటరీ ఎం శంకర్ బాబు





**విశాఖపట్నం, మనసులోమాట, మే 31:**

ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో విశాఖ పోర్టుదే అగ్రస్థానమని విశాఖపట్నం పోర్ట్ అథారిటీ సెక్రటరీ ఎం శంకర్ బాబు తెలిపారు. స్థానిక ద్వారకా నగర్ బుదిల్ పార్కు హోటల్లో శనివారం సాయంత్రం జరిగిన నేషనల్ కన్వెన్షన్ కు ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నేషనల్ మేజర్ పోర్ట్స్ ఎస్సీ ,ఎస్టీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ 18వ నేషనల్ కన్వెన్షన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాబోవు కాలంలో ఎస్సీ ,ఎస్టీ పదోన్నతులను ఎప్పటికప్పుడు కల్పించడానికి యాజమాన్యం సిద్ధంగా ఉందన్నారు. అంబేద్కర్ జయంతిని విశాఖ పోర్టులో ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. 18వ జాతీయ కన్వెన్షన్ లో పలు అంశాలపై చర్చించుకోవడం అభినందనీయమన్నారు. ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు అంకుష్ కుంబ్లే (ముంబై) మాట్లాడుతూ దేశంలోని ఎనిమిది మేజర్ పోర్టుల్లో ఉద్యోగులుగా ఉన్న వారితో ఈ ఫెడరేషన్ ఏర్పడిందని వారి హక్కులు, సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

వీపీఏ ఎస్సీ, ఎస్టీ ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్స్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఫెడరేషన్ గౌరవాధ్యక్షుడు విపి దనిచా (కాండ్ల), ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి. ఉమామహేశ్వరరావు, ఎం.దేవీశ్వర రావు , ఉపాధ్యక్షుడు ఇ వెంకట్రావు, ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఓ రామలింగం, జి శివరామకృష్ణ, తదితరులు ప్రసంగించగా ఎం ఎం ఎస్ ఎస్ సింగ్ , ఎం సత్యనారాయణ, ఎస్ చిట్టయ్య, దేశంలోని పలు పోర్టుల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేడు తెలుగు జాతి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే రోజు

- దశాబ్దాల పోరాటాలు– తరాల ఆకాంక్షలకు ఫలితం. 30 ఏళ్ల టీడీపీ పోరాటంతో దక్షిణ కోస్తా రైల్వే జోన్ సాకారం
- ఉత్తరాంధ్ర ఆత్మగౌరవానికి ప్రతీకగా రైల్వే జోన్ విజయోత్సవంలా జరుపుకోవాలి
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



**గాజువాక (మనసులోమాట )మే 31**

జూన్ 1వ తేదీ తెలుగు ప్రజల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే రోజని, ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల, తరాల పోరాటం, లక్షలాది మంది ఆకాంక్షలకు ప్రతిరూపంగా విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఆవిర్భవిస్తోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ విజయం ఒక్క నాయకుడిదో కాదని ఉత్తరాంధ్ర నేలపై జన్మించిన ప్రతి తెలుగు బిడ్డదని అన్నారు.

ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ రైల్వే జోన్ కోసం జరిగిన ఉద్యమాలను, పోరాటాలను తలుచుకుంటే గర్వంగా ఉందన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి జరిగిన అన్యాయాలపై విద్యార్థులు, యువకులు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు ఏకతాటిపైకి వచ్చి పోరాడిన ఉద్యమ ఫలితమే నేడు దక్షిణ కోస్తా రైల్వే జోన్ అని చెప్పారు.

**ఒక తరం పోరాటం... మరో తరం సాధించిన విజయం**

రైల్వే జోన్ కోసం ఎంతో మంది నాయకులు తమ జీవితాలను అంకితం చేశారని పల్లా గుర్తు చేశారు. కీర్తిశేషులు ఎర్రన్నాయుడు ప్రారంభించిన ఉద్యమం నేడు ఆయన కుమారుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు హయాంలో ఫలితాన్నివ్వడం విశేషమన్నారు. ఎం.ఎస్. మూర్తి గ చేసిన పోరాటానికి నేడు ఆయన మనవడు విశాఖ ఎంపీ శ్రీభరత్ గా

ప్రజాప్రతినిధిగా ఉన్న సమయంలో న్యాయం జరిగిందన్నారు. అలాగే ప్రతిమశెట్టి అప్పలనరసింహం , అనేక మంది ఉద్యమకారులు, ప్రజా ప్రతినిధులు చేసిన కృషి కూడా ఈ విజయానికి పునాది అని పేర్కొన్నారు. ఒక తరం ఉద్యమం చేస్తే మరో తరం దాన్ని సాకారం చేసుకున్న అరుదైన చారిత్రక ఘట్టం ఇది అని పల్లా వ్యాఖ్యానించారు.

**30 ఏళ్ల టీడీపీ పోరాటానికి విజయ ఫలితం**

దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు తెలుగుదేశం పార్టీ మూడు దశాబ్దాలుగా సాగించిన నిరంతర పోరాటానికి దక్కిన విజయమని పేర్కొన్నారు. రైల్వే జోన్ కోసం టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పార్లమెంట్‌లోనూ, ప్రజాక్షేత్రంలోనూ నిరంతరం గళమెత్తారని గుర్తు చేశారు. రేపటి నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్ అధికారికంగా కార్యకలాపాలు ప్రారంభించడం తెలుగు ప్రజల ఆకాంక్షలకు దక్కిన గౌరవమన్నారు.

ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో పొందుపరిచిన హామీని కార్యరూపంలోకి తీసుకురావడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పట్టుదల కీలక పాత్ర పోషించిందన్నారు. రైల్వే జోన్ అంశాన్ని ఎప్పటికప్పుడు కేంద్రం దృష్టికి తీసుకెళ్తూ నిరంతర ఒత్తిడి తీసుకువచ్చారని చెప్పారు.

ప్రధాని నరేంద్ర మోదీ సహకారం, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మద్దతు, కేంద్ర మంత్రి రామ్ మోహన్ నాయుడు, ఎంపీ శ్రీభరత్, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్ తదితరుల కృషి కూడా ఈ విజయానికి కారణమైందన్నారు. ఇటీవల విశాఖపట్నం కేంద్రంగా భవిష్యత్తులో బుల్లెట్ రైలు ప్రాజెక్టును తీసుకొస్తామని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించడం ఉత్తరాంధ్ర అభివృద్ధికి మరింత ఊతమిచ్చే అంశమని పేర్కొన్నారు. రైల్వే జోన్ ఏర్పాటుకు పూర్తి సహకారం అందించి, ప్రక్రియను వేగవంతం చేసిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఉత్తరాంధ్ర ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

**వైసీపీ నిర్లక్ష్యంతో ఐదేళ్లు జాప్యం**

2019లో జోన్ ప్రకటించిన తర్వాత కూడా గత వైసీపీ ప్రభుత్వం భూసేకరణ వంటి కీలక అంశాలను పూర్తిచేయడంలో విఫలమైందని పల్లా విమర్శించారు. కేవలం ప్రకటనలకే పరిమితమై ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లలేకపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్ సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించి జోన్ ఆవిర్భావానికి మార్గం సుగమం చేసిందన్నారు.

**ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త దిక్సూచి**

ఇప్పటి వరకు రైల్వేకు సంబంధించిన చిన్న చిన్న సమస్యల పరిష్కారం కోసం కూడా భువనేశ్వర్‌పై ఆధారపడాల్సి వచ్చేదని పల్లా గుర్తు చేశారు. ఉద్యోగాలు, నియామకాలు, అభివృద్ధి పనులు, రైల్వే ప్రాజెక్టుల కోసం ఉత్తరాంధ్ర ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఇప్పుడు విశాఖలోనే జోనల్ కార్యాలయం ఉండటంతో స్థానిక అవసరాలకు అనుగుణంగా వేగంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, అండర్ బ్రిడ్జిలు, కొత్త రైళ్లు, ట్రాక్ విస్తరణ, స్టేషన్ అభివృద్ధి వంటి అంశాల్లో గణనీయమైన పురోగతి కనిపిస్తుందని పేర్కొన్నారు. రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు ఏర్పాటుకు అవకాశాలు పెరగడంతో యువతకు ఉద్యోగావకాశాలు మరింత విస్తరించనున్నాయని తెలిపారు.

**పోర్టులు, పరిశ్రమలకు బలమైన అండ**

విశాఖపట్నం, గంగవరం పోర్టులు, ఉక్కు కర్మాగారం, పారిశ్రామిక కారిడార్లు, తయారీ రంగాలకు రైల్వే జోన్ ఎంతో ఉపయోగపడుతుందని పల్లా వివరించారు. సరుకు రవాణా వ్యయం తగ్గడంతో పరిశ్రమలకు పోటీ సామర్థ్యం పెరుగుతుందని చెప్పారు. ఎగుమతులు, దిగుమతులు వేగవంతమవడంతో ఉత్తరాంధ్ర ఆర్థిక కార్యకలాపాలు మరింత విస్తరించే అవకాశం ఉందన్నారు. గాజువాక, అచ్యుతాపురం, నక్కపల్లి, విశాఖ పారిశ్రామిక ప్రాంతాలతో పాటు పోర్టు ఆధారిత పరిశ్రమలకు రైల్వే జోన్ గొప్ప ఊతమివ్వబోతోందన్నారు. స్థానిక స్థాయిలో తీసుకునే నిర్ణయాలు పరిశ్రమల విస్తరణకు దోహదపడతాయని తెలిపారు.

**ప్రతి తెలుగు వాడి విజయోత్సవం**

దేశంలో 18వ రైల్వే జోన్‌గా, సుమారు 4 వేల కిలోమీటర్ల పరిధితో, ఆంధ్రప్రదేశ్‌లో 99 శాతం రైల్వే నెట్‌వర్క్‌ను కవర్ చేసే జోన్‌గా దక్షిణ కోస్తా రైల్వే అవతరించడం గర్వకారణమని పల్లా పేర్కొన్నారు. ఇది కేవలం ఒక రైల్వే జోన్ కాదు. ఉత్తరాంధ్ర ఆత్మగౌరవానికి లభించిన గౌరవం. ప్రజల ఆకాంక్షలు, ఉద్యమాల విజయానికి ప్రతీక. అందుకే జూన్ 1ను ప్రతి నియోజకవర్గంలో, ప్రతి గ్రామంలో, ప్రతి రైల్వే స్టేషన్ వద్ద సంబరంగా జరుపుకోవాలి. మిఠాయిలు పంచుకుని ఈ విజయాన్ని ప్రజల విజయంగా చాటాలి అని పిలుపునిచ్చారు.

ప్రజల సమస్యలపై నిజాయితీగా, నిరంతరం పోరాడితే ఫలితం తప్పక వస్తుందనే నమ్మకానికి దక్షిణ కోస్తా రైల్వే జోన్ సజీవ నిదర్శనమని, రేపటి రోజు తెలుగు జాతి చరిత్రలో నిలిచిపోయే రోజని, మనందరి పోరాటాలకు లభించిన ప్రతిఫలమని, తెలుగు ప్రజలంతా దీనిని పండుగలా జరుపుకోవాలని పల్లా కోరారు.

# గ్రాడ్యుయేట్స్ ఆధ్వర్యంలో ముగిసిన సమ్మర్ శిక్షణ తరగతులు ముఖ్యఅతిథిగా డాక్టర్ ఆళ్ల వసంత కుమార్





**మునగపాక, మే 31, మనసులో మాట**

మండలంలో తోటాడ పంచాయతీ గవర్ల అనకాపల్లి గ్రామంలో mగ్రాడ్యుయేట్స్ క్లబ్ ఆధ్వర్యంలో మే నెల అంతా జరిగిన సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం జరిగింది. నెల రోజులు కూడా పిల్లలందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనేక అంశాల పైన వారికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ ఎముకలు కీళ్లలు, కండరాల వైద్యులు నిపుణులైన డాక్టర్ ఆళ్ల వసంత కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వసంత కుమార్ మాట్లాడుతూ ఈ గ్రామంలో పుట్టడం ఒక అదృష్టమని నిజంగా నాతోటి మిత్రులు క్లబ్ ఏర్పాటు చేసి అందులో నన్ను భాగస్వామ్యం చేసినందుకు మరియు లైఫ్ మెంబర్గా అవకాశం ఇచ్చినందుకు వారికి అభినందనలు తెలియజేశారు. ఈ నెలరోజులు కూడా ఉదయం 9 గంటల నుంచి 12:00 వరకు పిల్లలకు రకరకాల ఆలోచనల తో కూడిన విద్య ఆటలు నేర్పడం అదే విధంగా సనాత ధర్మాన్ని అనుసరించి భగవద్గీత శ్లోకాలు చూడకుండా చెప్పడం చాలా ఆనందంగా ఉందని. ఎల్కేజీ యూకేజీ పిల్లలు చేత కూడా చూడకుండా శ్లోకాలు చెప్పించడం ఈ నెలరోజులు బాగుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వందమంది పిల్లలకి ప్లాంకులు పెన్సిల్ ఎరేజర్ సార్పర్పొచ్ పెన్నులు ఇవ్వడం జరిగింది. అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పిల్లలను పంపించిన తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి మాస్టారు అశ్విని టీచర్ శిల్పకారుడు మరియు డ్రాయింగ్ మాస్టర్ స్వామీజీ పాల్గొన్నారు

# 'విశాఖ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆఫ్ ద డేఫ్' ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ




**విశాఖపట్నం, మనసులోమాట , మే 31:**

వేసవి తాపానికి తమ వంతు సహాయంగా బదిరులు పాదచారులకు మజ్జిగ పంపిణీ చేసి సేవా కార్యక్రమాల్లో ముందున్నారు. 'విశాఖ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆఫ్ ద డేఫ్' ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహ వద్ద వేసవి రోజుల్లో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సంస్థ ఏర్పాటు చేసిన 11 ఏళ్లుగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఆదివారం నిర్వాహకులు తెలిపారు. ఇందులో భాగంగా మజ్జిగ, మంచినీరు అందిస్తూ వారంతా ఆదర్శంగా నిలిచారు. కార్యక్రమంలో విశాఖ డిస్టిక్ అసోసియేషన్ ఆఫ్ డెఫ్ సభ్యులు ఎస్ గంగాభవాని, డి రమేష్, వీ చంద్రశేఖర్, కే నరసింహామూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపాటి గొడవకు చాకుతో దాడి.. పోలీసులను ఆశ్రయించిన బాధితుడు

**విశాఖపట్నం, మనసులోమాట, మే 31:**



చిన్నపాటి గొడవకు ఓ వ్యక్తి చాకుతో దాడి చేసిన ఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. భీమిలి మండలం, పాత పరదేశి పాలెం జగనన్న కాలనీకి చెందిన ఎం.రాము(30) కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈయనకు భార్య పిల్లలు ఉన్నారు. శనివారం రాత్రి రాముతో అదే ప్రాంతానికి చెందిన మరో వ్యక్తికి గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో రాముపై ఆగ్రహంతో ఆ వ్యక్తి చాకుతో దాడి చేయడంతో శరీరంపై పలుచోట్ల తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే బంధువులు దగ్గర్లో ఉన్న ఆసుపత్రికి తీసుకువెళ్లి రాముకు చికిత్స అందించారు. అనంతరం దాడి చేసిన వ్యక్తిపై భీమిలి పోలీస్ స్టేషన్లో బాధితుడు రాము ఆదివారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. భీమిలి సీఐ బి తిరుమలరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# డీఎస్సీ అక్రమాలపై నేడు కలెక్టరేట్ వద్ద భారీ నిరసన :చిన్న శ్రీను

**విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 31 :**



టీడీపీ ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ 2025 రిక్రూట్మెంట్ లో జరిగిన అక్రమాలు, అవకతవకలపై వైఎస్సార్ సీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం కలెక్టరేట్ వద్ద భారీ నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్టు జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ ఛైర్పర్సన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) తెలిపారు. జిల్లా వైఎస్సార్ సీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో జరగనున్న ఈ నిరసన కార్యక్రమంలో డీఎస్సీ బాధితులు, నిరుద్యోగులు, విద్యార్థులు, పార్టీ యువజన విభాగ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొంటారని ఆయన తెలిపారు. టీడీపీ ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీ రిక్రూట్మెంట్లో 16 వేల పైచిలుకు టీచర్ పోస్టుల భర్తీలో అతి పెద్ద కుంభకోణం చోటుచేసుకున్నట్లు ఉద్యోగాలు కోల్పోయిన అర్హులైన అభ్యర్థుల నుంచి అనేక అనుమానాలు వ్యక్తమౌతున్నాయని చిన్న శ్రీను అన్నారు. మెరిట్ లిస్ట్ ప్రకటించకుండా, దాన్ని బహిర్గత పరచకుండా కేవలం ఫోన్లు ద్వారా సమాచారం ఇచ్చి 1:1 నిష్పత్తిలో పోస్టుల భర్తీ చేయడం పట్ల ఉద్యోగాలు కోల్పోయిన అభ్యర్థుల్లో ఆందోళన నెలకొందని తెలిపారు. ఎస్సీఆర్టీలో కాంట్రాక్ట్ ఉద్యోగికి డీఎస్సీలో టాప్ ర్యాంక్ రావడంతో ఈ అక్రమాలు వెలుగులోకి రావడం, ఆపై అభ్యర్థి వివరాలను డేటా బోర్డ్ నుంచి తొలగించడంతో అర్హులైన అభ్యర్థుల్లో అనేక అనుమానాలు తలెత్తాయని అన్నారు. దీంతో ఇది మెగా డీఎస్సీ కాదు దగా డీఎస్సీ అంటూ అభ్యర్థుల్లో చర్చ మొదలైందని తెలిపారు. స్పోర్ట్స్ కోటాలో అక్రమంగా ఎక్కువ టీచర్ పోస్టులు భర్తీ చేసినట్టు రోజుకో సమాచారం వెలుగులోకి వస్తుందని పేర్కొన్నారు. దీంతో ఉద్యోగాలు కోల్పోయిన బాధిత అభ్యర్థుల తరుపున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలను చేపడుతూ ఈ దగా డీఎస్సీ అక్రమాలపై సీబీఐతో విచారణ చేయించాలని డిమాండ్ వస్తోందని తెలిపారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుంచి వైసీపీ యువజన శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని బాదితుల పక్షాన నిలిచి వారికి న్యాయం జరిగేలా పోరాడాలని ఆయన సూచించారు.

# నాగులపల్లి లో ఎమ్మెల్యే కొణతాల పలు కుటుంబాలకు పరామర్శ



**మునగపాక, మే 31, మనసులో మాట**

మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు రామకృష్ణ మండలంలోని నాగులపల్లి గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించారు. టిడిపి మాజీ మండల అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు మాతృమూర్తి దొడ్డి జగ్గయ్యమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా దొడ్డి శ్రీనివాసరావు కొణతాల రామకృష్ణ పరామర్శించారు. అలాగే తెలుగుదేశం నేత కొణతాల శివ బాబు నాయుడు ఇటీవలే స్వర్గస్తులయ్యారు. ఆయన కుటుంబ సభ్యులను కొణతాల పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. అదేవిధంగా దేవాంగులపేటలో నివాసం ఉంటున్న కొణతాల అభిమాని అలంక శివ అప్పారావు అనారోగ్యానికి గురి కావడంతో వారింటికి స్వయంగా వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొణతాల రామకృష్ణ వెంట మాజీ సర్పంచ్, నాగులపల్లి పిఎసిఎస్ పర్సన్ ఇన్చార్జ్ ఎల్లపు వెంకట భాస్కర రావు, హై స్కూల్ కమిటీ చైర్మన్ పి నూకాలయ్య, మండల బిజెపి అధ్యక్షుడు మల్ల కాళేశ్వరరావు, విశ్రాంత సైన్సిస్ట్ చదరం శివాజీ, మొల్లేటి నాగేంద్ర, పెతకం శెట్టి రాజనాయుడు, ఆడారి గణేష్,బిసెట్టి కోటేశ్వరరావు పలువురు పాల్గొన్నారు.

# జ్యేష్ట పౌర్ణమి వేళ ఆధ్యాత్మిక వైభవం

## ప్రత్యేక యజ్ఞంలో ఎమ్మెల్యే విజయ్‌కుమార్





**రాంబిల్లి మే 31 మనసులో మాట**

జ్యేష్ట పౌర్ణమి సందర్భంగా రాంబిల్లి మండలం కొత్తూరు గ్రామం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. గ్రామంలో వెలసిన శ్రీ గుమ్మడి అమ్మలు అమ్మవారి ఆలయంలో ప్రజల ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సమృద్ధి కోసం ప్రత్యేక యజ్ఞక్రతువును అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్‌తో పాటు సుందరపు సతీష్‌కుమార్, సుందరపు రవికుమార్ ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. దాదాపు మూడు గంటల పాటు శాస్త్రోక్తంగా సాగిన యజ్ఞంలో వారు యజ్ఞవేదిక వద్ద కూర్చొని విశేష ఆహుతులు సమర్పించారు. వేద మంత్రోచ్ఛారణల నడుమ సాగిన ఈ పవిత్ర క్రతువు భక్తులను ఆధ్యాత్మిక భావంలో ముంచెత్తింది.
స్థానిక వేద పాఠశాల కార్యదర్శి పెద్దింటి సూర్యనారాయణమూర్తి పర్యవేక్షణలో అధ్యాపకులు కులకర్ణి, ఆకొండి సాయి, రాచకొండ శ్రీనివాసశర్మ, భాగవతుల సాయి తదితరులు, వేద పాఠశాల విద్యార్థులతో కలిసి మంత్రపఠనాలు నిర్వహించారు. జ్యేష్ట పౌర్ణమి వంటి పుణ్యదినాన ప్రజల క్షేమం కోసం నిర్వహించిన ఈ మహాయజ్ఞం విశేషంగా ఆకట్టుకుంది.
పూజా కార్యక్రమాల అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రజాప్రతినిధులు, వేద పండితులు, గ్రామ పెద్దలు కలిసి నిర్వహించిన ఈ ధార్మిక కార్యక్రమంపై గ్రామస్తులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# యువతకు ఆదర్శం డిప్యూటీ తహసీల్దార్ పాంగి హరిశంకర్

- అభినందన సభలో కొనియాడిన బీజేవైఎం నాయకులు



**హుకుంపేట మే 31 మనసులో మాట**

హుకుంపేట మండలం శోభకోట పంచాయతీ సుంద్రుపుట్టు గ్రామానికి చెందిన పాంగి హరిశంకర్ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్2 పరీక్షల్లో ఓపెన్ కేటగిరీలో డిప్యూటీ తహసీల్దార్‌గా ఎంపికై యువతకు ఆదర్శంగా నిలిచారని బీజేవైఎం నాయకులు పాంగి మత్స్య కొండబాబు అన్నారు. ఆదివారం గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సభలో ఆయన పాల్గొని డిప్యూటీ తహసీల్దార్ పాంగి హరిశంకర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాడేరు శ్రీ మోదకొండమ్మ వారి చిత్రపటాన్ని అందజేసి అభినందనలు తెలిపారు.
అనంతరం మత్స్య కొండబాబు మాట్లాడుతూ, సామాన్య నిరుపేద గిరిజన కుటుంబంలో జన్మించిన హరిశంకర్ చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయినా, పేదరికాన్ని జయిస్తూ పట్టుదలతో చదువుకొని ఇంజినీరింగ్ పూర్తి చేశారని అన్నారు. కష్టాలను అధిగమించి గ్రూప్ 2 పరీక్షల్లో విజయం సాధించి డిప్యూటీ తహసీల్దార్‌గా ఎంపికై తూర్పుగోదావరి జిల్లాలో బాధ్యతలు చేపట్టడం గిరిజన యువతకు గర్వకారణమని పేర్కొన్నారు. హరిశంకర్ సాధించిన విజయాన్ని యువత ఆదర్శంగా తీసుకుని ఉన్నత విద్య, ప్రభుత్వ ఉద్యోగాల సాధనకు కృషి చేయాలని ఆయన సూచించారు. క్రమశిక్షణ, కఠోర శ్రమ, ఆత్మవిశ్వాసం ఉంటే ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని అన్నారు.
ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుమన్, పార్వతీపురం ఎంఈవో పాంగి రామయ్య, జి.మాడుగుల హౌసింగ్ ఏఈ దూరు ఈశ్వరరావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మినుముల గోపాలపాత్రుడు, ఉపాధ్యాయులు గడ్డి పాంగి అప్పారావు, శిరగం కోటిబాబు, సాగెని సత్యనారాయణ, ఎస్. రాజేష్, టీడీపీ నాయకులు కోరాబు రాంబాబు, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మునగపాక ఇందిరమ్మ కాలనీలో ఘనంగా సత్తమ్మ తల్లి పండుగ

- అమ్మవారిని దర్శించుకున్న మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, బొడ్డేడ అప్పలనాయుడు





**మునగపాక, మే 31, మనసులో మాట**

మండలంలో గల ఇందిరమ్మ కాలనీలో శ్రీ సత్తమ్మ తల్లి అమ్మవారి పండుగ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుండే భక్తులు తరలివచ్చి అమ్మవారికి పసుపు కుంకంలు సమర్పించారు. మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాము, జనసేన నేత బొడ్డేడ అప్పలనాయుడు అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. రాత్రికి కాలనీలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు.

# పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలి



**విజయనగరం టౌన్, మే 31 (మనసులో మాట) :**

జిల్లా గ్రంథాలయ సేవా సంఘం చేపట్టిన పుస్తక హుండీ ద్వారా సేకరించిన పుస్తకాలను ఆదివారం స్థానిక గురజాడ కేంద్ర గ్రంథాలయంలో విద్యార్థులకు పంపిణి చేసారు. ఈ సందర్భంగా సంఘం వ్యవస్థాపకులు అబ్దుల్ రవూఫ్, గౌరవ అధ్యక్షులు నాలుగెస్సుల రాజు మాట్లాడుతూ విద్యార్థులంతా పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పుస్తక హుండీకి పుస్తక దాతలు విశేషంగా స్పందిస్తున్నారని, సేకరించిన పుస్తకాలను ఎప్పటికప్పుడు అవసరమైన విద్యార్థులకు, గ్రంథాలయాలకు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# అప్పలరాజు పురంలో శ్రీకృష్ణ ఆలయంలో వార్షికోత్సవం వేడుకలు

**చీడికాడ, మే 31, (మనసులో మాట)**

మండలంలో అప్పలరాజు పురం గ్రామంలో శ్రీకృష్ణ ఆలయ 13వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి ఈ ఆలయ వార్షికోత్సవం వేడుకలు గ్రామానికి చెందిన చీపురుపల్లి వారి కుటుంబీకులు ఆధ్వర్యంలో జరిగాయి ఈ సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించారు భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు



మనసులోమాట

# జగనన్న కాలనీ మిగులు స్థలాలు ఆక్రమణ

- రెవెన్యూ అధికారుల అండదండలతో విక్రయాలు
- ఫిర్యాదు చేసిన పట్టించుకోని రెవెన్యూ అధికారులు




**బొబ్బిలి, మే 31,(మనసులో మాట)**

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత బొబ్బిలి నియోజకవర్గం ఎమ్మెల్యే సూచనల మేరకు ప్రస్తుత ఎమ్మార్వో( ఎల్. పి. సి. ) ల్యాండ్ పొజిషన్ సర్టిఫికెట్స్ ప్రస్తుత అధికార పార్టీ చోటా మోటా నాయకులకు ఇస్తున్నారని బొబ్బిలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా అధికార ప్రతినిధి మువ్వల శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గుణ తోట వలస గ్రామ పరిధిలో సర్వేనెంబర్ 85 లో అప్పటి వైసిపి ప్రభుత్వం పేదలకు సుమారు 75 కుటుంబాలకు నివాస గృహాలు ఇచ్చింద ని గుణ తోట వలస గ్రామస్తులు తెలిపారు అన్నారు.

కాలనీలో మిగులు భూమిని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చోటామోటా నాయకులు ఆక్రమించుకొని రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై ల్యాండ్ పొజిషన్ సర్టిఫికెట్లు ఏర్పాటు చేసుకుని లక్షల రూపాయలకు అమ్ముకుంటున్నారని అక్కడ స్థానిక పెద్దలు నా ముందు వాపోయారని మువ్వల అన్నారు.

ఈ విషయమై మాజీ వైసీపీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే కి ఆ గ్రామ పెద్దలు కొంతమంది ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించి ఎమ్మార్వో కి ఉత్తరం ద్వారా తగిన చర్యలు తీసుకోవాలని వ్రాసి,ఫోను ద్వారా కూడా ఎమ్మార్వో కి చెప్పడం జరిగిందని అక్కడ స్థానిక పెద్దలు గత ఆరు నెలలుగా ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ తిరుగుతున్న న్యాయం చేయలేదని, ఎటువంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు వాపయోరన్నారు.

స్థానిక ఎమ్మార్వోకు ఫోన్ ద్వారా ఈ విషయమై అడగగా పీఎం రోజ్గార్ యోజన పథకం కింద ఎల్. పి. సి. లు ఇచ్చానని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారన్నారు.

రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కూటమి నాయకుల దౌర్జన్యం స్పష్టంగా కనిపిస్తుందని మువ్వల అన్నారు.

## నర్సీపట్నంలో ప్రైవేటు మహిళా జూనియర్ కళాశాల మంజూరు

**నర్సీపట్నం రూరల్, మే 31, ( మనసులో మాట) :**

నర్సీపట్నంలో మహిళల విద్యాభివృద్ధి కి మరో ముందడుగు పడింది. నర్సీపట్నంలో నూతనంగా ఆదిత్య మహిళా జూనియర్ కళాశాల మంజూరు కావడంపై కళాశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. కళాశాల మంజూరుకు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా ప్రత్యేక కృషి చేసిన స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడుకు యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది. నూతన మహిళా జూనియర్ కళాశాల ఏర్పాటుతో గ్రామీణ, పట్టణ



ప్రాంతాల విద్యార్థినులకు ఉన్నత విద్య మరింత చేరువ కానుందని యాజమాన్యం పేర్కొంది. దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గడంతో బాలికల విద్యాభ్యాసానికి ప్రోత్సాహం లభిస్తుందని తెలిపింది. ఈ మంజూరుతో నర్సీపట్నం విద్యా రంగంలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని, మహిళల సాధికారతకు కళాశాల దోహదపడుతుందని అభిప్రాయపడింది. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ లగుడు హరిప్రసాద్, అయ్యన్నపాత్రుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, భవిష్యత్తులోనూ విద్యారంగ అభివృద్ధి కి ఆయన సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు

## ఘనంగా శ్రీ అభయాంజనేయ స్వామి ప్రథమ వార్షికోత్సవం

**అచ్చుతాపురం మే 31 మనసులో మాట.**

అచ్చుతాపురం పంచాయతీ ఇందిరమ్మ కోలని లో ఆంజనేయ స్వామి మొదటి వార్షికోత్సవ సందర్భంగా అచ్చుతాపురం సర్పంచ్ కుండ్రపు వెంకినాయుడు ఆహ్వానం మేరకు యలమంచిలి నియోజకవర్గం వైసీపీ యువ నాయకులుకాబోయే ఎమ్మెల్యే ధర్మ శ్రీ ముద్దుబిడ్డ కర్ణం సూర్య ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామి వారికీ ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ కోన బుజ్జి, సంధ్య దేశం శెట్టి శంకరావు, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు శేయాద్రి బుజ్జిగారు,పంచాయతీ వింగ్ నియోజకవర్గం అధ్యక్షులు బలిరెడ్డి శ్రీను, అచ్చుతా పురం మండలం యూత్ అధ్యక్షులు కారుకుండి



గంగూలీ శ్రీను, సర్పంచ్ లు దొడ్డి కృష్ణపీలా నర్సింగ రావు, మొటూరు వైసీపీ యూత్ అధ్యక్షులు కిల్లాడి వరాహ కృష్ణ, ఇందిరమ్మ కోలని నాయకులు తానా ధనుంజయ్ అనిల్, కొల్లి నాయుడు మరియు కోలని వాసులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ దగాపోరును విజయవంతం చేయండి... వైఎస్సార్‌సీ పీ యువజన విభాగం పిలుపు



**రోలుగుంట మనసులో మాట మే 31.**

అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన రోలుగుంటలో నిర్వహించిన సమావేశంలో కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను దగా చేసినందుకు నిరసనగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న 'సమరభేరి' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం జనరల్ సెక్రటరీ గొండు సిద్ధు పిలుపునిచ్చారు.

ఆదివారం మండల కేంద్రం రోలుగుంటలోని జెడ్పీటీసీ పోతల లక్ష్మి శ్రీనివాస్ నివాసంలో మండల స్థాయి పార్టీ యువజన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గొండు సిద్ధు మాట్లాడుతూ.ఉపాధ్యాయ శిక్షణ పొందిన వారికి 2025లో మెగా డీఎస్సీ నిర్వహించి, ఫలితాల విడుదలలో దగా చేసి ఎందరినో కూటమి ప్రభుత్వం ఉసురుపెట్టుకోవడం అన్యాయమన్నారు. అంతేకాకుండా ఒక్కో ఉద్యోగాన్ని సుమారు రూ.15 లక్షలకు అమ్ముకుంటున్నారని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో ఎలాంటి పైసా లంచం లేకుండా ఉద్యోగాలు కల్పించారని గుర్తుచేశారు. డీఎస్సీ2025లో దగాపడిన వారికి న్యాయం కోసం అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరగనున్న ఈ మెగా డీఎస్సీ దగాపోరులో మండలంలోని అన్ని గ్రామాల నుంచి యువజన కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు టీవీ రవణ, ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పార్టీ యువజన విభాగం జిల్లా జనరల్ సెక్రటరీ సిద్ధు పిలుపు మేరకు మండలంలో గల పార్టీకి చెందిన అన్ని పంచాయతీల సర్పంచులు, ఆయా సెగ్మెంట్ల ఎంపీటీసీలు, మండల కమిటీ, పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలందరూ సహకరించాలని కోరారు. సోమవారం ఉదయం 08:00 గంటలకు అందరూ రోలుగుంట ఎమ్మార్వో కార్యాలయం వద్దకు చేరుకోవాలని, అక్కడి నుంచే అందరూ కలిసి బయలుదేరుతారని వారు అన్నారు..

## కనువిందుగా తురాయి పూలు



**డుంబ్రిగుడ, మే 31, మనసులో మాట:**

అల్లూరి జిల్లా మన్యం సహజ సిద్ధ ప్రకృతి అందాలకు నిలయం పచ్చని కొండలు, జలపాతాలు, మంచు సోయగాలతోపాటు వేసవిలో పుష్ప జాతులు కనువిందు చేస్తున్నాయి. పర్యాటక కేంద్రం చాపరాయి జలవిహారిలో జాతీయ రహదారికి అనుకుని ఎర్రని తురాయి పూల చెట్లు దర్శనమిస్తున్నాయి. ప్రతిఏటా మే నెలలో చెట్టు నిండా ఎర్రని తురాయి పూలు పర్యాటకులకు ఆకట్టుకుంటున్నాయి. చెట్టు నిండా ఎర్రని పూలను పర్యాటకులు ఆసక్తిగా తిలకిస్తున్నారు.

# దక్షిణ కోస్తా రైల్వే జోన్‌తో అభివృద్ధికి నూతన శకం

- ఉత్తరాంధ్ర చిరకాల స్వప్నం సాకారం
- డబుల్ ఇంజన్ సర్కార్ సంకల్పానికి ప్రతీకగా విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ప్రారంభం
- ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు దూరదృష్టి ఫలితమే ఈ చారిత్రక ఘట్టం
- రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మంత్రి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**నిమ్మాడ/శ్రీకాకుళం, మే 31 (మనసులో మాట):**
ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల ఆకాంక్ష, మూడు తరాల పోరాటాల ఫలితంగా విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ రేపటి నుంచి అధికారికంగా కార్యకలాపాలు ప్రారంభించనుండటం చారిత్రాత్మక ఘట్టమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఇది కేవలం పరిపాలనా నిర్ణయం మాత్రమే కాదని, ఉత్తరాంధ్ర అభివృద్ధి చరిత్రలో సువర్ణ అధ్యాయానికి నాంది పలికే మైలురాయని ఆయన అభివర్ణించారు. దీర్ఘకాలంగా ప్రజలు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థలు చేసిన నిరంతర ఉద్యమాలకు ఇది విజయ చిహ్నమని మంత్రి తెలిపారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని 'డబుల్ ఇంజన్ సర్కార్' కృషి వల్లే ఈ మహత్తర లక్ష్యం సాకారమైందన్నారు. రాష్ట్ర విభజన చట్టంలో రైల్వే జోన్ అంశాన్ని చేర్చేందుకు కృషి చేసిన తెలుగుదేశం పార్టీ, జనసేన, భారతీయ జనతా పార్టీల పాత్రను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు.

**ఉత్తరాంధ్ర ఆర్థికాభివృద్ధికి కొత్త దిశ**

దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుతో పరిపాలనా వికేంద్రీకరణకు బలమైన పునాది పడటమే కాకుండా, రైల్వే మౌలిక సదుపాయాల విస్తరణ, కొత్త ప్రాజెక్టుల అమలు, సరకు రవాణా సామర్థ్యాల పెంపు, పారిశ్రామిక పెట్టుబడుల ఆకర్షణకు విస్తృత అవకాశాలు ఏర్పడనున్నాయని మంత్రి వివరించారు. విశాఖపట్నాన్ని దేశంలోని ప్రముఖ రవాణా, వాణిజ్య కేంద్రంగా తీర్చిదిద్దే ప్రక్రియలో ఈ జోన్ కీలక పాత్ర పోషించనుందని ఆయన పేర్కొన్నారు.

# అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే విజయకుమార్





**అచ్యుతాపురం మే 31 మనసులో మాట.**
అచ్యుతాపురం పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి వారి తొలి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం మన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో, ఇందిరమ్మ కాలనీ ప్రజల సమక్షంలో అత్యంత భక్తిశ్రద్ధలతో మరియు వైభవంగా జరిగింది.
ఈ సందర్భంగా కాలనీ ప్రజలతో ఎమ్మెల్యే సమావేశమై వారి సమస్యలు, అవసరాలపై చర్చించారు. ప్రజలందరూ సహకరిస్తే కాలనీలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ హామీ పట్ల కాలనీ ప్రజలు, యువత సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.
అలాగే శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠకు సహకరించిన దాతలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది.
ఈ వేడుకలకు ఎమ్మెల్యే పాటు సుందరపు సతీష్ కుమార్ సతీసమేతంగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఇందుకు గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ కార్యక్రమానికి విచ్చేసిన కూటమి ప్రధాన నాయకులు, కార్యకర్తలు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# అనంతగిరి లో తెలుగు తమ్ముళ్లకు వ్యక్తిగత విభేదాలు

- పార్టీ విధి విధానాలు పాటించని నాయకులు
- కార్య నిర్వహణపై ప్రధాన కార్యదర్శి గాలి సురేంద్ర ఆగ్రహం



**అనంతగిరి, మే 31 మనసులో మాట**
అనంతగిరి మండలంలో తెలుగు తమ్ముళ్లకు అంతర్గత విభేదాలు ఏర్పడడంతో పార్టీ కార్యకలాపాల నిర్వహణ పై నెలకొన్న పరిస్థితులపై పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గాలి నరేంద్ర తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ నియమ నిబంధనలు, పక్కనపెట్టి కొందరు పార్టీలో వలస వచ్చిన పక్షులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు.
గాలి నరేంద్ర మాట్లాడుతూ, ప్రస్తుతం మండల అధ్యక్షులు సోవేరీ సుబ్బారావు అనారోగ్య కారణంగా పూర్తిస్థాయిలో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనలేని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. అటువంటి సమయంలో పార్టీ మండల స్థాయిలో పార్టీ కార్యక్రమాలు, సమావేశాలు, అధికారిక బాధ్యతల నిర్వహణ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో జరగాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అయితే ఈ నేపథ్యంలో పూర్తిగా విస్మరించి, ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మండల ఉపాధ్యక్షుడు మరియు కూటమి పార్టీలోకి ఈ మధ్య కాలంలో చేరినటువంటి వలస పక్షులు కలిసి పార్టీ కార్యక్రమాలను నిర్వహించడం బాధాకరమని అన్నారు.
పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలను పక్కనబెట్టి కొందరు వ్యక్తులు తమ ఇష్టానుసారంగా వ్యవహరించడం వల్ల క్షేత్రస్థాయిలో ఎన్నో ఏళ్ల నుండి పార్టీ కి కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తల్లో అయోమయం నెలకొంటోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీకి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించే ముందు సంబంధిత నాయకులతో సంప్రదించడం, సమాచారం ఇవ్వడం, అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లడం అనేది నాయకుడి బాధ్యత అని చెప్పారు. మండలంలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తున్న నాయకులు, కార్యకర్తలకు సరైన గుర్తింపు లేకపోవడం వల్ల వారిలో నిరుత్సాహం పెరుగుతోందని నరేంద్ర పేర్కొన్నారు. కష్టకాలంలో పార్టీ జెండాను మోసిన వారిని విస్మరించడం సరికాదని, అలాంటి ధోరణులు కొనసాగితే రాబోతున్న స్థానిక ఎన్నికలలో పార్టీకి నష్టం వాటిల్లే అవకాశం ఉందని హెచ్చరించారు.

# వడ్డాది జంక్షన్ లో పోలీసుల వాహన తనిఖీలు..



**బుచ్చియ్యపేట, మే 30 (మనసు లో మాట):**
మండలంలోని వడ్డాది జంక్షన్ వద్ద బుచ్చియ్యపేట ఎస్ఐ పి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఆదివారం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో ద్విచక్ర వాహనాలు, నాలుగు చక్రాల వాహనాలు మరియు ఇతర వాహనాల పత్రాలను పరిశీలించడంతో పాటు ట్రాఫిక్ నిబంధనల అమలుపై ప్రత్యేక దృష్టి సారించారు. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ, ఇన్సూరెన్స్ మరియు ఇతర అవసరమైన పత్రాలను వెంట ఉంచుకోవాలని వాహన చోదకులకు సూచించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నియమాలను పాటించాలని, రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని వాహనదారులకు సూచనలు ఇచ్చారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ మరియు నేరాల నియంత్రణలో భాగంగా ఇటువంటి వాహన తనిఖీలు నిరంతరం నిర్వహించబడతాయని ఎస్ఐ పి మనోజ్ కుమార్ తెలిపారు.

# రూ.1లక్షను విడుదల చేయండి

**డుంబ్రిగుడ, మే 31, మనసులో మాట:**
పీటీజీ గిరిజనులకు కేటాయించిన అదనపు రూ 1లక్షను విడుదల చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ డిమాండ్ చేశారు. పీఎం జన్మన్ పథకంలో భాగంగా గిరిజనులకు అదనంగా గృహ నిర్మాణాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ 1లక్ష కేటాయించి ఇప్పటికి విడుదల చేయడంలో జాప్యంతో గృహ నిర్మాణాలు అసంపూర్తిగా దర్శనమివ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉన్న గుడిసెలను తొలగించి సొంతింటి కలను సాకారం చేసుకోవాలనే గిరిజనుల ఆకాంక్ష నెరవేరక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి కేటాయించిన రూ.1లక్షను లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసి ఆదుకోవాలని ఆయన కోరారు. ఆ సంఘం నాయకులు నూకరాజు, పండన్న, దొంబువి తదితరులు పాల్గొన్నారు.

# సెర్ప్ తో మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యం





- అర్హులైన ప్రతి స్వయం సహాయక సంఘ మహిళకు జీవనోపాధి
- జూలై నెలాఖరకు ప్రతి జిల్లాలో 200 మంది మహిళా పారిశ్రామికవేత్తలుండాలి
- ఉత్తరాంధ్ర జిల్లాల జీవనోపాధి కార్యక్రమ సమీక్షలో మంత్రి కొండపల్లి

**విశాఖసిటీ..మే31(మనసులో మాట)**

ఒక కుటుంబం ఒక పారిశ్రామిక వేత్త అన్న గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి విజన్‌కు అనుగుణంగా ప్రతి స్వయం సహాయక సంఘాన్ని ఒక పారిశ్రామిక వేత్త కుటుంబంగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మంత్రి పెందుర్తిలోని టిటిడిసి ప్రాంగణంలో ఉత్తరాంధ్రలోని ఆరు జిల్లాల డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్లు, డీపీఎంలు, జిల్లా సమాఖ్య సభ్యులతో నిర్వహించిన జీవనోపాధి కార్యక్రమాల సమీక్షలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సెర్ప్ తో స్వయం సహాయక సంఘాలలో ఉన్న మహిళల ఆర్థిక సాధికారతే తమ లక్ష్యమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 90 లక్షల మంది సంఘం మహిళలు, 4584 మంది నిపుణులు, 27 వేల మంది వీఓఏలు, 1.5 లక్షల మంది ఈనారీల తో సెర్ప్ చాలా బలంగా ఉందని... దీని ద్వారా ఉపాధి కల్పన మరింత విస్తృతం చేస్తామని మంత్రి తెలిపారు. మోడ్రన్ లాండ్రీ యూనిట్లు, హెయిర్ సెలూన్లు, కార్పెంట్రీ, బొటిక్ మేనేజ్‌మెంట్ రంగాల్లో శిక్షణ కోసం పైలెట్ ప్రాజెక్టులు చేపడతామని వెల్లడించారు. సంఘం మహిళలకు సాంకేతిక సాయం, మార్కెట్ సౌకర్యాలు కల్పించడంతో పాటు పీఎం సూర్య ఘర్ యోజన ద్వారా సోలార్ పవర్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉపాధి కల్పనలో బ్యాంకుల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్న మంత్రి, అర్హులైన మహిళలకు రుణ సదుపాయాలు కల్పించి, 2026 జూన్ నెలాఖరు నాటికి ఒక్కొక్క జిల్లాలో కనీసం 200 మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (FPOs) సమగ్ర బిజినెస్ ప్లాన్ రూపొందించుకోవాలని, కస్టమ్ హైరింగ్ సెంటర్ల (CHCs) ద్వారా రైతులకు యంత్ర పరికరాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. పాడి రైతుల కోసం నాణ్యమైన పశుగ్రాసం, సైలేజ్ మేకింగ్ యూనిట్లు మరియు పాలు, పాల ఉత్పత్తుల బ్రాండింగ్, మార్కెటింగ్‌పై శిక్షణ ఇస్తామన్నారు. అలాగే పీఎంజెజెబివై , పీఎంఎస్‌బివై పథకాల కింద అర్హులైన మహిళలందరికీ బీమా కల్పించాలని సూచించారు.

### 5 లక్షల మంది మహిళా వ్యాపారవేత్తలే లక్ష్యం

గతంలో డిజిటలైజేషన్ ఇబ్బందులు ఉండేవని... ఇప్పుడు డ్వాక్రా మహిళలకు అందుబాటులో ఉండేలా డిజిటలైజేషన్ తీసుకువచ్చామని.. గ్రామీణ మహిళల పేదరిక నిర్మూలన కోసం ముఖ్యమంత్రి గారు ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నారని మంత్రి తెలిపారు. త్వరలోనే మన డబ్బులు... మన లెక్కలు అనే ఫోన్ యాప్ డ్వాక్రా మహిళల కోసం తీసుకు వస్తున్నామని.. దీని ద్వారా 85 లక్షల మంది సభ్యులు డ్వాక్రాలో చేసుకున్న అప్పులు, పొదుపు గురించి తెలుసుకోవచ్చన్నారు. అలాగే 5 లక్షల మంది మహిళలను వ్యాపారస్తులుగా చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి ఉన్నారని.. అందుకు అనుగుణంగానే మన ప్రణాళికలు ఉండాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి ఆయా జిల్లాల జిల్లా సమాఖ్య (జిల్లా సమాఖ్య) పాలకవర్గ సభ్యులతో ప్రత్యేకంగా సమావేశమై వారి అభిప్రాయాలు, సూచనలు తెలుసుకున్నారు. అలాగే గాటోస్ కేఫే, నేటివ్ అరకు కేఫే తదితర జీవనోపాధి భాగస్వామ్య సంస్థల ప్రతినిధులతో కూడా ముఖాముఖి సమావేశమై వారి అనుభవాలు, వ్యాపార విస్తరణ అవకాశాలపై చర్చించారు. అలాగే రాష్ట్రంలోని పీడీ, డీపీఎం, ఏపీఎంలకు 912 ల్యాప్‌ట్యాప్‌లు అందజేసే కార్యక్రమానికి మంత్రి శ్రీకారం చుట్టారు.

సెర్ప్ సీఈఓ కరుణ వాకాటి మాట్లాడుతూ, ప్రతి జిల్లాలో జీవనోపాధి అవకాశాలను స్థానిక వనరులకు అనుగుణంగా విస్తరించాలని, మహిళలకు రుణాలు, మార్కెటింగ్, నైపుణ్యాభివృద్ధి మరియు వ్యాపార నిర్వహణలో పూర్తి స్థాయి సహకారం అందించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో లైవ్లీహుడ్స్ డైరెక్టర్ శివశంకర్ ప్రసాద్, హెచ్‌ఆర్ డైరెక్టర్ కల్యాణ్ చక్రవర్తి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్

- జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్

**విశాఖసిటీ..మే31( మనసులో మాట)**

విశాఖపట్నం జిల్లా కలెక్టరేట్‌లో జూన్ 1 సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు జరుగుతాయని, రెవెన్యూ అధికారులతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను పూర్తి వివరాలతో సమర్పించాలని సూచించారు. అలాగే 'మీ కోసం' కాల్ సెంటర్ 1100 సేవలు, Meekosam.ap.gov.in వెబ్‌సైట్‌ను వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఇప్పటివరకు ఆయా శాఖలకు అందిన ఫిర్యాదులు, తీసుకున్న చర్యలపై సమీక్ష ఉంటుందని, సంబంధిత నివేదికలతో అధికారులు నిర్ణీత సమయానికి రావాలని ప్రకటన ద్వారా ఆదేశించారు.

# సూపర్ స్టార్ కృష్ణ జయంతి



**గాజువాక (మనసులోమాట )మే 31**

సూపర్ స్టార్ కృష్ణ జన్మదినం సందర్భంగా పెద్దగంట్యాడ 75 వార్డ్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు నమ్మి అప్పారావు నివాసం వద్ద కేక్ కట్ చేసి సేవా కార్యక్రమాలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

### డేరింగ్ & డాషింగ్ హీరో కోసం

తెలుగు తెరపై అందాల 'అల్లూరి'గా, సాహసానికి నిలువెత్తు 'గూఢచారి'గా, 350+ చిత్రాలతో చరిత్ర సృష్టించిన అసలు సిసలైన సూపర్ స్టార్ మన కృష్ణ . మీ జేమ్స్‌బాండ్ స్టైల్, మీ చిరునవ్వు, మీ ధైర్యం తెలుగు ప్రేక్షకులకు ఎప్పటికీ స్ఫూర్తి తెలుగు సినీ పరిశ్రమానికి "మొదటి కలర్, మొదటి 70ఎమ్ ఎమ్ , మొదటి డీటీఎస్, మొదటి కౌబాయ్... తెలుగు సినిమాకు 'మొదటి' అనే పదాన్ని పరిచయం చేసిన సాహసి, ప్రయోగాలకు చిరునామా, నటశేఖరుడు కృష్ణ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మీరు లేని లోటు తీరనిది, మీ జ్ఞాపకం చెరగనిది."

"తెర మీద ఆయన నడిచొస్తే థియేటర్ దద్దరిల్లేది. ఆయన నవ్వితే కోటి దీపాలు వెలిగేవి. అతడే సూపర్ స్టార్ కృష్ణ. మీ కీర్తి అజరామరం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్డు పూడి పరదేశి గారు,నమ్మి అప్పలనాయుడు, నక్క అప్పారావు, నమ్మి రాము, మార్డు పూడి రాములు, శశిటేట్టి ఈశ్వరావు, ఉండ అప్పారావు, నమ్మి రామకృష్ణ, మొల్లి సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# సమాచార శాఖలో ఆర్జేడి మణిరామ్ సేవలు ఆదర్శనీయం




- పదవీ విరమణ సభలో ఆత్మీయతను చాటిన ఉద్యోగులు, సిబ్బంది
- 39 ఏళ్ల పాటు వివిధ హోదాల్లో సేవలందించిన ఆర్జేడీ వి.మణిరామ్

**విశాఖసిటీ..మే31(మనసులో మాట)**

సమాచార పౌర సంబంధాల శాఖలో వివిధ హోదాల్లో సుదీర్ఘ కాలం పాటు ఉత్తమ పనితీరు కనబరిచిన వడలి మణిరామ్ సేవలు ఆదర్శనీయమని ఆ శాఖ ఉత్తరాంధ్ర జిల్లాల డీఐపీఆర్వోలు, విశ్రాంత ఉద్యోగుల సంఘ ప్రతినిధులు, జర్నలిస్టులు పేర్కొన్నారు. 39 ఏళ్ల పాటు వివిధ ప్రాంతాల్లో వివిధ హోదాల్లో సేవలందించి ఆర్జేడీ హోదాలో ఆదివారం పదవీ విరమణ చేసిన వడలి మణిరామ్ కు ఆ శాఖ ఉత్తరాంధ్ర జిల్లాల ఉద్యోగులు, సిబ్బంది స్థానిక జడ్పీ మీటింగు హాలులో వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు.

# నేటి నుంచి విశాఖ రైల్వే జోన్ పూర్తి స్థాయి కార్యాచరణ

- ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల సాకారం
- అభివృద్ధికి కొత్త ఇంజిన్‌గా దక్షిణ కోస్తా రైల్వే జోన్
- విశాఖ రైల్వే జోన్ కేవలం పరిపాలనా విభాగం కాదు.. ఉత్తరాంధ్ర భవిష్యత్తును మార్చే అభివృద్ధి వేదిక
- రైల్వే ఉద్యోగులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్



**అనకాపల్లి ప్రతినిధి, మే 31 (మనసు లో మాట ):**

ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో రాష్ట్రానికి ఇచ్చిన అత్యంత కీలక హామీలలో ఒకటైన విశాఖ రైల్వే జోన్ జూన్ 1 నుంచి పూర్తి స్థాయిలో కార్యాచరణ ప్రారంభించనున్న నేపథ్యంలో ఉత్తరాంధ్ర ప్రజలకు రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్‌గారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా దశాబ్దాలుగా ఉత్తరాంధ్ర ప్రజలు ఎదురుచూస్తున్న రైల్వే జోన్ కల సాకారం కావడం చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. ప్రస్తుతానికి విశాఖపట్నం సిరిపురం డెక్‌లో తాత్కాలిక భవనం నందు కార్యాచరణ మొదలుకాబోతుందని జోన్ కొరకు ఇప్పటికే 3,532 చదరపు మీటర్ల విస్తీర్ణంలో అత్యాధునిక సౌకర్యాలతో రైల్వే జోన్ కార్యాలయ సముదాయం దాదాపు రూ.15.50 కోట్ల వ్యయంతో నిర్మించాబోయే భవనం ద్వారా పరిపాలనా వ్యవస్థ మరింత బలోపేతం కానుందని తెలిపారు.విశాఖ కేంద్రంగా ఏర్పడుతున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త దిశను చూపనుందని అన్నారు.ప్రస్తుతం వాల్తేరు డివిజన్ పరిధిలోని విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలతో పాటు ఒడిశాలోని కొన్ని ప్రాంతాలకు సంబంధించిన రైల్వే పరిపాలన ఇకపై విశాఖ కేంద్రంగా మరింత సమర్థవంతంగా కొనసాగనుందని తెలిపారు. రైల్వే పరిపాలన ప్రజలకు మరింత చేరువ కావడంతో పాటు, ప్రాంతీయ అవసరాలకు అనుగుణంగా వేగవంతమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు.

# హెల్మెట్ తప్పనిసరి

## : లావేరు ఎస్సై కొండపల్లి అప్పలసూరి



**డుంబ్రిగుడ, మే 30 మనసులో మాట:**

తల్లిపాలకు దూరమైన అయిదు నెలల శిశువుకు యూనిటీ ఫర్ ఛారిటీ సంస్థ ఔదర్యాన్ని చాటించి పాలడబ్బాలను వితరణ చేసి అదుకున్నారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ తల్లిపాలకు దూరమైన బాధిత కుటుంబంపై సంస్థ దృష్టికి తీసుకెళ్లారు. సంస్థ ప్రతినిధులు నీలి నారాయణ, జోస్పిన్ స్పందించి బాధిత కుటుంబానికి పాలడబ్బాలను వితరణ చేశారు. శిశువుకు బలన్నిచ్చే పాలడబ్బాలను ప్రతినెల అందిస్తామని వారన్నారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో విద్య, ఆరోగ్యంపై దృష్టిసారించి సంస్థ సేవలు అందించడం అభినందనీయమని ఆయన అన్నారు. బాధిత శిశువు తండ్రి రాజుకుమార్, శాంతి, అప్పారావు, లలిత తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను ప్రోత్సహించడంలో తల్లిదండ్రులు, కోచ్‌ల పాత్ర అమూల్యం




- సమ్మర్ కోచింగ్ క్యాంపుల ముగింపు *ఉత్సవంలో రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
- గోపాలపట్నం డీఎస్ఏ ఇండోర్ స్టేడియంలో అట్టహాసంగా ఉత్సవం
- పాల్గొన్న ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు,జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్

**విశాఖసిటీ..మే31( మనసులో మాట)**

క్రీడాకారులను ప్రోత్సహించడంలో తల్లిదండ్రులు, కోచ్‌ల పాత్ర అమూల్యమని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు, క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (SAAP) ఆధ్వర్యంలో గోపాలపట్నంలోని డీఎస్ఏ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంపుల ముగింపు ఉత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. రాష్ట్ర క్రీడా, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్, జిల్లా క్రీడా అభివృద్ధి సంస్థ చైర్మన్ ఎం. అభిషిక్త్ కిశోర్, ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. క్రీడాకారులకు అత్యుత్తమ శిక్షణ, ఆధునిక మౌలిక వసతులు, అవసరమైన ప్రోత్సాహకాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు ఉపాధి అవకాశాలకు కూడా దోహదపడతాయని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారులు, వారిని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు, శిక్షణ అందిస్తున్న కోచ్‌లందరికీ అభినందనలు తెలిపారు. పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ వారికి అవసరమైన సహకారం అందిస్తున్న తల్లిదండ్రుల పాత్ర ప్రశంసనీయమన్నారు. క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహదపడటంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని చెప్పారు.

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ సమ్మర్ కోచింగ్ క్యాంపులు భవిష్యత్ క్రీడా తారలను గుర్తించి తీర్చిదిద్దే వేదికలుగా నిలుస్తున్నాయని అన్నారు. చిన్ననాటి నుంచే సరైన శిక్షణ అందిస్తే విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉందన్నారు. విశాఖపట్నాన్ని రాష్ట్ర క్రీడా రాజధానిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు.

కార్యక్రమంలో ద్రోణాచార్య, అర్జున అవార్డు గ్రహీతలను సన్మానించారు. సమ్మర్ కోచింగ్ క్యాంపుల్లో ప్రతిభ కనబరిచిన బాలబాలికలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ క్రమంలో క్రీడాకారులు చేసిన ప్రతిభా విన్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో శాప్ బోర్డు డైరెక్టర్ ఎం. దుర్గా రమేష్ కుమార్, డీఎస్డీవో జూన్ గ్యాలియట్, ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి కె. సూర్యనారాయణ, ద్రోణాచార్య అవార్డు గ్రహీత రమణారావు, కోచ్‌లు, క్రీడాకారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ ఈ ఆర్ ప్రీమియర్ లీగ్ – ఏ మోడీ కప్

**ఎచ్చెర్ల, మే 31, (మనసులో మాట)**

శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల నియోజకవర్గ యువతలో క్రీడాస్ఫూర్తి మరియు ఐక్యత పెంపొందించడం కోసం యువనాయకుడు ఎన్. తేజ బాబు నిర్వహిస్తున్న "ఎన్ ఈ ఆర్ ప్రీమియర్ లీగ్ _ ఏ మోడీ కప్" క్రికెట్ టోర్నమెంట్ నేడు పదహారో రోజు జరిగిన క్వార్టర్ ఫైనల్ క్రికెట్ ఆట రసవత్తరంగా సాగింది. 65 వ మ్యాచ్‌లో రణస్థలం మరియు ముద్దాడ జట్లు తలపడగా ముద్దాడ టీమ్ విజేత గా నిలిచింది.

ఎచ్చెర్ల శాసన సభ్యులు నడుకుదిటి ఈశ్వర రావు, నిర్వాహకులు ఎన్.తేజబాబు ఈ మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచిన ఆటగాడికి, అలాగే జట్టు సభ్యులను ఉత్సాహ పరచడానికి విచ్చేసిన స్థానిక కూటమి నేతలను సన్మానించారు.

